వరంగల్ వార్త
వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు
ఆదివారం 10, సెప్టెంబర్ , 2023 16 పేజీలు

## జాతీయ లోక్ అదాలత్ ద్వారా 3885కేసుల పరిష్కారం




16లో.. జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్ర శర్మ

## ఏజెన్సీలో విషజ్వరాల విజృంభణ

- విపరీతంగా పెరుగుతున్న దోమల బెడద
- ఎక్కువగా ప్రబలుతున్న డెంగ్యూ, మలేరియా
- రంగాపురంలో డెంగ్యూ ప్రబలి వైద్యం అందక ఒకరు మృతి
- నిర్లక్ష్యం వ్యవహరిస్తున్న వైద్యులు .. మలేరియా సిబ్బంది
- రంగాపురం పరిధిలో మరికొందరికి డెంగ్యూ జ్వరాలు
- జిల్లా వైద్యాధికారులు మలేరియా సిబ్బంది, వైద్యులపై పట్టింపేది
- రోగుల ప్రాణాలను చెలగాటం ఆడుతున్న వైనం

2 లో..



మేడారం, ప్రభాతవార్త : ఏజెన్సీ గ్రామాలలో డెంగ్యూ, మలేరియా జ్వరాలు విజృంభిస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు జ్వరాలు అంతులేకుండా వస్తున్నాయి. దోమకాటు పెరగడం, నివారణ చర్యలు చేపట్టకపోవడం, వంటి నిర్లక్ష్య దోరణితో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. తాడ్వాయి మండలంలోని డెంగ్యూ వ్యాధి వ్యాప్తి చెందుతుంది. నార్లాపురం, కామారం, రంగాపురం, గ్రామాలలో మొదటిదశలో జ్వరాలు ప్రబలాయి.

## తల్లకిందులైనట్లేనా ?



2 లో..

- నిలిచిన ఎన్నికల ప్రచారం
- అధికారికంగానే అందిన ఆదేశాలు
- జమిలి వార్తల నేపథ్యంలో గందరగోళం
- మహిళా రిజర్వేషన్ తలరాతలు మార్చేనా

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్ : నిన్న మొన్నటి దాకా అధికార బిఆర్ఎస్‌తో పాటు, అన్ని రాజకీయ పార్టీల్లోనూ ఎన్నికల హడావిడి ఎంత ముమ్మరంగా సాగిందో అందరం చూశాం. పాలకపక్షమైతే సాదర ఖర్చులకి అడ్వాన్సుగా కొంత నగదుని సిట్టింగ్‌లకు ఇచ్చినట్లు వార్తలొచ్చాయి. ర్యాలీలు, సమీక్షలు, సంక్షేమపథకాల మంజూరీలకు సంబంధించి కసరత్తులు, ఇలా ఎంఎల్ఎలు తమతమ సెగ్మెంట్లలో ఎలక్షన్ కాక పుట్టించారు. కానీ ఇంతలోనే ఇంజన్ చల్లబడింది.

## అధికార పార్టీకేనా గృహాలక్ష్మి

- పేదలకు అందని ప్రభుత్వ ఫలాలు
- కార్యకర్తలనే ఎంపిక చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు
- ఆందోళనకు సిద్ధమవుతున్న మండల ప్రజలు

2 లో..




మంగపేట, ప్రభాతవార్త : ప్రభుత్వ పధకాలు అధికార పార్టీ నాయకులకు వరంలా మారుతున్నాయి. ప్రభుత్వం ఏపథకం పెట్టినా ముందుగా మాపార్టీ కార్యకర్తలకే అంటున్న బిఆర్ఎస్ నాయకులు ప్రభుత్వ కార్యాలయాల్లో అప్‌లోడ్ చేసిన ధరఖాస్తు దారుల జాబితాను తీసుకుని వచ్చి గ్రామాల్లో ఒక చోట చేరి హడావిడి చేస్తున్నారు. తాము చేసిందే ఫైనల్ మేము చెప్పిందే ఫైనల్ అధికార పార్టీకి చెందిన క్యార్యకర్తలకే గృహలక్ష్మీ ఇల్లు వస్తాయని బిఆర్ఎస్ కార్యకర్తలు ఎవరు ధరఖాస్తు చేసుకున్నారో తమ అనుచరులను ఎంపిక చేసే పనిలో అధికార పార్టీ నాయకులు నిమగ్నమయ్యారు.

## జాతీయ లోక్ అదాలత్‌కు భారీ స్పందన

- ఒక్క రోజులోనే 2,772కేసుల పరిష్కారం
- భారత రాజ్యాంగం కల్పించిన చట్టాలను గౌరవిస్తూ ప్రజలు జీవించాలి..
- వివాదాలకు తావులేని జీవితాలను ప్రజలు నిర్మించుకోవాలి
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.నారాయణ బాబు




16లో..

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి భారత రాజ్యాంగ కల్పించిన చట్టాలను గౌరవిస్తూ ఎటువంటి వివాదాలకు తావులేని జీవితాలను ప్రజలు నిర్మించుకోవాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్, ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి పి.నారాయణ బాబు అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ప్రాంగణాల్లో శనివారం జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహించారు.

## రాజయ్యకు బీ-ఫామ్ ఇవ్వాలని గళమెత్తిన మహిళలు

స్టేషన్‌ఘన్‌పూర్, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర సాధనలో అధికార కాంగ్రెస్‌పార్టీలో ఎమ్మెల్యే పదవిని త్యాగం చేసి కేసీఆర్ వెంట నడిచిన ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్యకు బీఫామ్ ఇవ్వాలని కోరుతూ నియోజకవర్గ మహిళలు డివిజన్‌కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం సమావేశమయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దళితులను గుడిలోకి బడిలోకి రానివ్వని జీవితాల్లోంచి ఎమ్మెల్యే రాజయ్య వలన ఇప్పుడిప్పుడే బయటకు బతుకుతున్నామని వాపోయారు.



16వ పేజీలో...

- ఇల్లు అలకగానే పండుగకాదు
- చేర్పులు.. మార్పులు ఉంటాయి
- ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య

# ఏజెన్సీలో విషజ్వరాల విజృంభణ

(మొదటి పేజీ తరువాయి..)

స్థానికంగా ఆరోగ్య కేంద్రం ఉన్నప్పటికి ఆసుపత్రికి వచ్చిన రోగులకు అరకొరగా చూసి వదిలేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఆసుపత్రి పరిధిలోని గ్రామాలలో డెంగ్యూ జ్వరాలు ప్రబలి వైద్యం అందక అతలాకుతలం అవుతున్నారు. మండలంలోని రంగాపురంలో డెంగ్యూ వ్యాధి ప్రబలి సునారికాని నర్సింగరావు అనే యువకుడు గురువారం రాత్రి మృతిచెందాడు. వారం రోజులుగా జ్వరంతో బాధపడుతున్నాడు. స్థానికంగా వైద్యం చేసే మలేరియా అధికారులు సిబ్బంది పట్టించుకోలేకపోవడంతో కుటుంబసభ్యులు జ్వరంతో అతనిని ఏటూరునాగారం, మలుగు ఆసుపత్రులకు తీసుకెళ్ళారు. డెంగ్యూ వ్యాధి ప్రబలిందని, అప్పటికే విషమించిందని, వరంగల్ తీసుకెళ్లాల్సిందిగా డాక్టర్లు తెలిపారు. ఆర్థిక స్తోమత లేకపోవడంతో హన్మకొండ ప్రైవేటు ఆసుపత్రికి వెళ్ళి పరీక్ష చేయించగా అప్పటికే మృతిచెందాడు. అతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. రంగాపురంలోని ఎస్సీ కాలనీ అంతా రోధించసాగింది. అంతేకాకుండా చుట్టుపక్కల గ్రామాలలో కూడా డెంగ్యూ, మలేరియా జ్వరాలు ప్రబలిన వారు వైద్యం అందక పట్టణాలకు వలస వెళ్తున్నారు. ఈ క్రమంలో ప్రజల ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. వర్షాకాలం మధ్యదశకు వచ్చినప్పటికి మలేరియా, డెంగ్యూ జ్వరాలు ప్రబలుతుంటే వైద్యం అందించి కాపాడాల్సిన వైద్యులు, సిబ్బంది, వాళ్ల ఇండ్లవైపు కన్నెత్తిచూడకపోవడం వాళ్ళ నిర్లక్ష్యానికి నిదర్శనంగా ఉందంటున్నారు. జిల్లా వైద్య ఉన్నతాధికారులు ఏజెన్సీని సందర్శించినప్పుడు ఆసుపత్రుల్లో ఆ సమయానికి సిబ్బంది లేకపోవడం డాక్టర్లు ఉండకపోవడం దృష్టికి వచ్చినప్పటికి చూసి చూడకుండా వెళ్లడం గ్రామాలకు వెళ్ళినప్పుడు ప్రజలు జ్వరాల భారిన పడడం వైద్యశాఖ ఉన్నతాధికారుల దృష్టికి రావడం జరిగినప్పటికి సమస్యను రోగులు తెలిపినప్పటికి తమ వారు వస్తున్నారు. కదా .. వాళ్ళే చూసుకుంటాలే అనే చందంగా ఈ చెవితో విని ఆ చెవితో వదిలేసి వెళ్ళిపోతున్నారు. జిల్లా ఉన్నతాధికారుల నిర్లక్ష్య భావమే గ్రామస్థాయిలో పనిచేస్తున్న సిబ్బంది పట్టించుకోకపోవడం కారణమవుతుందని అంటున్నారు.

# తల్లకిందులైనట్లేనా ?

(మొదటి పేజీ తరువాయి..)

ఎన్నికల ఖర్చుని ఆపేసి దూకుడు తగ్గించమని అధిష్ఠానం నుంచే సూచనలు అందినట్లు కొన్ని ప్రధాన పత్రికల్లో వార్తలు వెలువడ్డాయి. దీంతో ఓ వారంపాటు హడావిడి చేసిన బిఆర్ఎస్ వారు ఉన్నట్టుండి అంతా సర్దేశారు. కాంగ్రెస్ పార్టీ అయితే అబ్యర్థుల ఎంపిక ప్రక్రియని వాయిదా వేసేసింది. ఇప్పట్లో ఈ కార్యక్రమం ఉండదని శ్రేణులకు సూచన ప్రాయంగా చెప్పేసింది. ఇంతలోనే ఇదంతా ఎందుకు జరిగిందో, ప్రదాన రాజకీయ పార్టీలు ఈ నిర్ణయాన్ని ఎందుకు తీసుకున్నాయో.,ఒకవిధంగా బహిరంగ రహస్యమే. జమిలి ఎన్నికల నిర్వహణకు కేంద్ర సమాయత్తమవుతున్నదనే వార్తల నేపథ్యంలో, తొందర పడరాదనుకున్నారు. ఐతే ఇక్కడ ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన అంశం ఏమంటే.,కేంద్ర మంత్రులు కొందరు "జమిలి" ఇప్పట్లో ఉండదని చెబుతున్నప్పటికీ.,కేంద్ర ఎన్నికల ప్రధానాధికారి చేసిన తాజా వ్యాఖ్య అనుమానాలకు తావిస్తున్నది. ఏదేని అసెంబ్లీ కాలపరిమితి ఆరు మాసాలు మాత్రమే ఉన్న స్థితిలో.,అక్కడ ముందస్థు ఎన్నికలను పెట్టే అధికారం తమకున్నదని ఆయన పేర్కొన్నారు. ఇదే అందరిలో అనుమానాన్ని రేకెత్తిస్తున్నది. ఈ క్రమంలోనే బిఆర్ఎస్, కాంగ్రెస్‌లు జాగ్రత్త పడ్డాయి. తొందరపడి ఎన్నికల ప్రచారాన్ని మొదలెడితే, డిశెంబర్‌లో జరగాల్సిన తెలంగాణా ఎన్నికలు ఒకవేళ ఇంకా ఆలస్యమైతే, ఖర్చుని తట్టుకోవడం కష్టమని వారు భావిస్తున్నారు. అందువల్ల సైలెంట్ అయిపోయారంతా. ఇదిలా ఉంటే.,మోడీ సర్కార్ మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో చూపిస్తున్న శ్రద్ధ కూడా, దేశవ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల మీద తీవ్ర ప్రభావం చూపనున్నది. ఈ బృహత్తర కార్యాన్ని సాకారం చేసుకుని, మహిళల మద్దతు పొందిన తరువాతనే జాతీయ ఎన్నికలకు వెళ్ళాలనే తలంపు బిజెపి సర్కార్‌లో స్పష్టంగా కనిపిస్తున్నందున, ఇది కేవలం నెలల వ్యవధిలోనే చట్టంగా జాతికి అందబోతున్నట్లు ప్రచారం జరుగుతున్న వేళ, ఇదే అందుబాటులోకి వస్తే ఇప్పుడున్న ఏ అసెంబ్లీ నియోజకవర్గం మహిళలకు రిజర్వ్ అవుతుందో కూడా ఎవ్వరూ చెప్పలేరు.

# అధికార పార్టీకేనా గృహలక్ష్మి

(మొదటి పేజీ తరువాయి..)

అధికార పార్టీ నాయకుల ఇళ్ళ వద్ద తిరనాళ్ళలను తలపిస్తున్నాయి. దీనిపై మండల ప్రజలు తీగ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇల్లు లేని పేదల కల సోంత ఇల్లు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న పథకాలు అధికార పార్టీకి వరంగా మారుతున్నాయి. అధికార పార్టీ నాయకులు తమ అనుచరులకు, కార్యకర్తలకే అంటున్నారు. ప్రభుత్వం ఎటువంటి గైడ్‌లెన్స్ ఇవ్వక ముందే అధికార పార్టీ నాయకులు ఎవరికి ఇల్లు ఇవ్వాలని వడపోత కార్యక్రమాన్ని మొదలు పెట్టారు. అయితే ధరఖాస్తు పెట్టుకున్న వారి జాబితాలను అధికార పార్టీ నాయకులకు ఎలా వచ్చింది ఎవరు ఇచ్చారనే దానిపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. మరి ఈగృహలక్ష్మీ పథకం పేదలకా లేక బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అనే విషయంలో అధికారులు తెలియజేయాల్సి ఉంది.

**గృహలక్ష్మీ లబ్ధిదారుల ఎంపిక అధికారులే చేస్తారు. తహశీల్ధార్ వీరస్వామి,**

ఇటువంటి ప్రచారాన్ని నమ్మి మోసపోవద్దు మంగపేట మండలంలో కొందరు గృహలక్ష్మీ లబ్ధిదారుల జాబితాను తయారు చేస్తున్నారని, లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నారని తెలిసింది అటు వంటిది ఏమీ పైఅధికారుల నుండి ఎటువంటి సమాచారం లేదని దీనికి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో, అధికారులతో సర్వే చేయించి లబ్ధిదారుల ఎంపిక చేయాల్సి ఉంటుందని మంగపేట తహశీల్దార్ వీరస్వామి తెలిపారు. కొందరు గ్రామాల్లో కూర్చుని ఇళ్ళ వద్ద అందరినీ పిలిపించి ఎంపిక చేయడంలో అర్థం లేదని దానిని అధికారులు ఏవిధంగా పరిగనలోకి తీసుకుంటారు. ప్రభుత్వ పథకాలు పార్టీలకు అతీతంగా చేస్తున్నారో తెలియడం లేదని ఇటువంటి వారిని నమ్మ వద్దని ఈపథకం కేవలం పేద ప్రజల కోసమే ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని కొందరు తయారు చేసే జాబితాను ఏవిధంగా అధికారులు, ప్రభుత్వం తీసుకుంటుదని తహశీల్దార్ ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్ నుండి ఎటువంటి ఆదేశాలు రాలేదని దానికి సంబందించిన గైడ్‌లైన్స్ ఇంకా రాలేదని త్వరలోనే దాని వివరాలను అధికారులకు అందుతాయని ఆయన పేర్కొన్నారు. గ్రామాల్లో జరిగే ఎంపిక ప్రక్రియకు విలువ ఉండదని దానిని ప్రజలు నమ్మ వద్దని తహశీల్ధార్ వీరస్వామి ప్రజలను కోరారు.



# తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక కాళోజీ

**బీఆర్ఎస్ పట్టణ అద్యక్షుడు డా.మడికొండ శ్రీను**

పరకాల,ప్రభాతవార్త: తెలంగాణ జాతి అస్తిత్వానికి ప్రతీక ప్రజాకవి కాళోజి నారాయణరావు అని బీఆర్ఎస్ పట్టణ అద్యక్షుడు డా.మడికొండ శ్రీను అన్నారు.స్తానిక అమరధామంలో పట్టణ కమిటి ఆద్వర్యంలో కాళోజి జయంతిని ఘనంగా నిర్వహించారు.కాళోజీ చిత్రపటానికి పలువురు నాయకులు నివాళులర్పించారు.ఈ సందర్బంగా శ్రీను మాట్లాడుతూ తెలంగాణ సమాజంలో భావి తరాలకైనా చెరగని చుక్క కాళోజి నారాయణ,కవిగా,సామాజిక నాయకుడిగా,ఆయన రచనలతో,తెలంగాణ సాయుదపోరాటంలో గాని,తెలంగాణ ఉద్యమంలో గాని,పెత్తందారుల ఆగడాలను దుర్మార్గాలను తన రచనల ద్వారా గేయాల ద్వారా తెలియజేస్తూ పెత్తందారుల అణచివేతదారుల కుట్రలను పటాపంచలు చేసి ఎప్పటికప్పుడు ప్రజలను చైతన్య పరచిన మహా మేధావి అన్నారు.అలాంటి వారు మన తెలంగాణలో పుట్టడం తెలంగాణకే గర్వకారణమన్నారు.ఇలాంటి మహోన్నతమైన వ్యక్తికి నాటి ప్రభుత్వం పద్మవిభూషణ్‌తో సత్కరించిందని తెలంగాణ ఉద్యమాన్ని ఎప్పటికపుడు తన భావాజాలంతో ఉత్తేజపరుస్తూ తెలంగాణ వైతాళికుడిగా నిలిచారని,తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కాళోజి జయంతిని పురస్కరించుకొని తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ భాష దినోత్సవంగా జరుపుతుందని,అంతే కాకుండా ఆయన పేరు మీద కాళోజి పురస్కారము అందజేస్తున్నారని తెలిపారు.ఆయన రచనల స్పూర్తి మరింత బలాన్ని,చైతన్యాన్ని నింపిందని,తెలంగాణ భాషకి తగిన గుర్తింపు కోసం తన రచన ద్వారా ప్రజల్లోకి చురుగ్గా పంపగలిగారన్నారు.కాళోజి ఆశయ సాదనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి,కౌన్సిలర్లు పసుల లావణ్య రమేష్,బండి రాణి సదానందం గౌడ్,ఏకు రాజు,పిఎస్‌సీఎస్ డైరెక్టర్ పంచగిరి శ్రీనివాస్,ఎస్సీ సెల్ అద్యక్ష కార్యదర్శులు శనిగరపు శ్రీనివాస్,బొచ్చు జేపి,ఏకు ఈశ్వర్,సోషల్ మీడియా కన్వీనర్ బండి రమేష్ గౌడ్,వార్డు కమిటి అద్యక్షులు బొట్ల నరేష్,బొచ్చు శ్రీనివాస్,నాయకులు బొచ్చు భాస్కర్,బొచ్చు రమేష్,బొచ్చు ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.



# టీడిపీ ఆద్వర్యంలో ఏపి సీఎం జగన్ దిష్టిబొమ్మ దగ్ధం



**చెన్నారావుపేట సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**

మండల కేంద్రం చెన్నారావు పేటలో తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేశారు.అవినీతి ఆరోపనలు అక్రమంగా తెలుగు దేశం ఆధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ ప్రధాన రహదారిపై మండల పార్టీ అధ్యక్షులు మల్లాడి వీరారెడ్డి ఆద్వర్యంలో ధర్నా నిర్వహించి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు,అనంతరం ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్య మంత్రిని అరెస్టు చేయడం అమానుషం అన్నారు.ఇందుకు వైసిపి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోగా తప్పదన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అల్లాడి వెంకట్‌నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ కండువ కప్పుకోనున్న ఉపసర్పంచ్ ?

**కొత్తగూడ సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**

కొత్తగూడ ఉపసర్పంచ్ ఈసం నరేష్ త్వరలో బిఆర్ఎస్ పార్టీలో చేరనున్నట్లు చెప్పుకుంటున్నారు. బిఆర్ఎస్ పార్టీ తమ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడు కుంటూ వెలుతున్న తరుణంలో ఆ పార్టీ విదివిధానాలు నచ్చే బిజెపికి చెందిన ఉపసర్పంచ్ ఈసం నరేష్ బిఆర్ఎస్ పార్టీ కండువ కప్పుకోనున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. మండల కేంద్రంలో బిజేపి పార్టీ నుండి గెలిచి ఉపసర్పంచుగా కొనసాగుతున్న ఈసం నరేష్ ఒక్క సారిగా ఆ పార్టీని వీడి బిఆర్ఎస్‌లోకి పోవాలని ఎందుకు నిర్ణయించుకున్నారో తెలియాల్సి ఉంది. దీంతో మండలంలో బిజేపి పార్టీ బలం తగ్గుతుందని, ఉపసర్పంచ్ నరేష్‌ను బుజ్జగించే పనిలో బిజేపి పార్టీ మండల నాయకులు ఉన్నట్లు తెలుస్తుంది.

# చంద్రబాబును అరెస్టు చేయడం సరికాదు

**కొత్తగూడ సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**

గత 40 సంవత్సరాలుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలుగు ప్రజలకు నిస్వార్ధంగా సేవ చేసిన వ్యక్తి నారా చంద్రబాబు నాయుడి పై ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి జగన్ తప్పుడు కేసులతో అక్రమ అరెస్టులకు పాల్పడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని టీడిపి సీనియర్ నాయకురాలు,మాజీ ఎంపీటీసి కల్తీ కొమ్మక్క ఎల్లయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొట్టమొదటి సారిగా రాష్ట్రంలో మహిళలను గుర్తించి డ్వాక్రా మహిళ సంఘాలను ఏర్పాటు చేసి పావుల వడ్డీకే రుణాలను ఇప్పించి మహిళ చైతన్యవంతులుగా చేసిన ఘనత నారా చంద్రబాబు నాయుడని అన్నారు.

## మంత్రి పువ్వాడని సత్కరించిన నాయకులు

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**

జిల్లాలోని శనివారం మంత్రి పువ్వాడ అజయ్ విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వ విఫ్ రేగాతో కలిసి శంకుస్థా పనలు చేసి, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ క్రమంలో బూర్గంపహాడ్ మండల పర్యటనలో భాగంగా శనివారం విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ని జెడ్పీటీసీ క్యాంప్ కార్యా లయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన బూర్గ ంపహాడ్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు తోకల సతీష్, గంగ రాజు యాదవ్, భద్రాద్రి జిల్లా సీనియర్ క్రికెటర్ మందా ప్రసాద్ పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న పోలీస్ సిబ్బందికి సన్మానం

**భద్రాచలం ప్రభాతవార్త:**

భద్రాచలం పోలీస్ స్టేషన్‌లో గత ఐదు సంవత్సరాలుగా సేవలు అందించి బదిలీపై వెళ్తున్న పోలీస్ సిబ్బందిని శనివారం సన్మానించారు. అప్పారావు ఏఎస్ఐ, శంకర్ హెచ్‌సీలు ఐదు సంవత్సరాలుగా భద్రాచలం పోలీస్ స్టేషన్‌లో ప్రజలకు మంచి సేవలు అందించి ట్రాన్స్‌ఫర్ అయి బూర్గంపహాడ్, భద్రాచలం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లకు బదిలీపై వెళ్తున్న సందర్భంగా భద్రాచలం పోలీసులు సన్మానించారు. వీరి స్థానంలో బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్ నుండి నరసింహారావు ఏఎస్ఐ, టేకులపల్లి పోలీస్ స్టేషన్ నుండి సూర్య ఏఎస్ఐ రిపోర్టు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాచలం సిఐ నాగరాజు రెడ్డి, ఎస్ఐలు మధుప్రసాద్, పీవీఎన్ రావు, విజయలక్ష్మిలు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ఘాతంతో రైతు మృతి

**తరిగొప్పుల, సెప్టెంబరు 9 ప్రభాతవార్త :**
ప్రమాదవశాత్తు కరెంటు షాక్‌తో ఓ రైతు మృతిచెందిన సంఘటన శనివారం అబ్దుల్ నాగారంలో చోటుచేసుకుంది. ఎస్ఐ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని అబ్దుల్‌నాగారం గ్రామానికిచెందిన భాషబోయిన రాజు(45) వ్యవసాయ పనుల నిమిత్తం ఉదయం బావివద్దకు వెళ్లాడు. ఇనుప నాగలి పనిముట్టును పత్తిచేను వద్దకు తీసుకెళ్లుతుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు తలగడంతో రాజు అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి కుమారుడు రోధనలతో స్థానికులు సంఘటన స్థలానికి వచ్చి చూడగా రాజు మృతిచెంది ఉన్నాడని, మృతుడి భార్య లక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు. కాగా, మృతుడు రాజుకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.
విద్యుత్ఘాఆ

## నేరాలు-దారుణాలు

## చంద్రబాబు అరెస్టు అప్రజాస్వామికం

**టిడిపి ములుగు జిల్లా అధ్యక్షుడు ఏర్ల వెంకన్న**



**ములుగు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :**
తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అరెస్టు చేయడాన్ని టిడిపి ములుగు జిల్లా అధ్యక్షుడు ఏర్ల వెంకన్న తీవ్రంగా ఖండించారు. ఆంధ్రప్రదేశ్‌లో వైసిపి ఆగడాలు రోజురోజుకు పెరిగి పోతున్నాయని, ఓటమి భయంతోనే చంద్రబాబుపై దాడులు చేస్తున్నారని ఆయన విమర్శించారు. స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాల్లో జరిగిన అవినీతి అంటూ సాకు చూపి చంద్రబాబు నాయుడును అప్రజస్వామికంగా అడ్డుకోవడంపై విమర్శలు గుప్పించారు. అతనిపై చేసిన ఎఫ్ఐఆర్‌లో స్పష్టత లేదని, అధికార బలాన్ని ఉపయో గించి జగన్ సర్కారు కుట్రలు చేస్తుందని తెలిపారు. దేశ రాజకీయాలను ప్రభావితం చేసిన చంద్రబాబుపై కుట్ర పూరితంగా వ్యవహరించడం సరికా దని, దీనికి తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఏర్ల వెంకన్న పేర్కొన్నారు.

## ఘనంగా కోళోజి జయంతి వేడుకలు



**వెంకటాపురం(నూగూరు), సెప్టెంబర్09,ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని స్దానిక మీసేవ కేంద్రం వద్ద మహాత్మ చైత్యన్య వేదిక అద్వర్యంలో కాళోజి జయంతి పురష్క రించుకోని జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.కాళోజి చిత్రాపటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు ఈసందర్భంగా మహత్మ చైతన్య వేదిక అద్యక్షుడు చిడెం రవికుమార్ మాట్లాడుతూ కోళోజి అడుగుజాడల్లో నడిచి వారి అశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని అయన తెలంగాణ ప్రాంతానికి, తెలంగాణ బాష,సాహిత్యానికి అయన చేసిన సేవా మరువలేనిది అని అయనను స్మరించుకుంటు ఈరోజు తెలంగాణ భాషా దినోత్స వంగా జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉంది అని తెలంగాణ ప్రజల ప్రతి ఉద్యమంలో ప్రతిద్వనిలాగా ఉన్న అయన జీవితం నేటి సమాజానికి స్ఫూర్తిదాయకం అన్నారు ఈకార్యక్రమంలో బట్టా రాజేష్,వికాస్,పోలిశెట్టి ఏడుకోండలు,కోప్పుల వినోద్, శివారెడ్డి, గంగాభవాణి, మొహన్‌సాయి, నాని,నాగేశ్వరావు,చంద్రకళ,రాజు తదితరులు పాల్గోన్నారు.

## ఏజేన్సీలో చట్టాలు అమలుకు కమీటి వేయాలి

**పూనెం సాయిదోర**

**వెంకటాపురం(నూగూరు),సెప్టెంబర్09,ప్రభాతవార్త:**
ఏజేన్సీలోని చట్టాలు పటిష్టంగా అమలు కావాలంటే సీనియర్ ఐఏఎస్ అధికారితో ప్రత్యేక కమీటి వేయలని సీనియర్ అదివాసీ నాయకుడు పూనెం సాయిదోర డిమాండ్ చేశారు మండల పరిధిలోని దానవాయిపేట గ్రామంలో జరిగిన అదివాసీల ముఖ్య సమావేశానికి అయన హాజరైయ్యారు ఈసందర్భంగా అయన మాట్లాడుతూ ఏజేన్సీలో అదివాసీల్లో భూముల్లో వారే కూలీలుగా మారే పరిస్దితి ఏర్పడింది అని ఇక్కడ ప్రత్యేక చట్టాలు ఉన్నా అవి అమలు కావడం లేదన్నారు ప్రభుత్వ భూములపై అదివాసీలకే హక్కు ఉన్న అది ఇక్కడ జరగడంలేదని భూములను ఇతరులు అక్రమించుకోని రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు అని దానవాయిపేటలో అదివాసీలకు అసైన్‌మెంట్ చేసిన భూమిని వెంటనే సర్వే నిర్వహించి అదివాసీలకి అప్పగించాలని అయన డిమాండ్ చేశారు లేని పక్షంలో ప్రత్యక్షకార్యచరణకి దిగుతాం అని హెచ్చరించారు ఈకార్యక్రమంలో అట్టం నాగేశ్వరావు,నరసింహారావు,నాగరాజు.ఇర్ప రాము, కోరం నర్సింహారావు,ఇర్ప బుల్లిఅట్టం సత్తెమ్మ,మడప నారయణ తదితరులు పాల్గోన్నారు.



## గుడుంబాను నిర్మూలించడమే ధ్యేయం

**-పస్ర ఎస్సై షేక్ మస్తాన్**



**పస్ర, ప్రభాతవార్త :**
మండలంలో పూర్తిగా గుడుంబాను నిర్మూలించడమే నా ధ్యేయమని పస్ర ఎస్సై షేక్ మస్తాన్ తెలిపారు. మధ్యతరగతి కుటుంబాలు పూర్తిగా నష్టపోయి ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వ నిషేధిత గుడుంబా తయారీ దారులు దీనినే ప్రధాన వృత్తిగా మలుచుకోవద్దని, వేరే వ్యాపార ఇతర వృత్తులను ఎంచుకోవాలని ఆయన సూచించారు. ఈ గుడుంబాను తయారీదారులపై కానీ, విక్రయదారులపైన చట్ట రీత్యా చర్యలు తీసుకోవబడునని ఆయన హెచ్చరించారు. ఎట్టి పరిస్థితిల్లో ఉపేక్షించేది లేదని ఆయన అన్నారు. ఇటీవల మొద్దులగూడెం గ్రామం కూడా తయారీదారులపై దాడులు నిర్వహించామని ఆయన అన్నారు. యువత కూడా చెడు వ్యసనాలకు బానిస కావద్దని ఆయన సూచించారు. ఈ గుడుంబా విక్రయదారులు, కానీ తయారుదారులు చేసే వారి వివరాలు తెలిస్తే ప్రజలు తెలియజేయాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. మండలంలోని పస్ర గ్రామంలో శాంతి భద్రతలకు ఎవరైనా విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ దరించాలని వాహనదారులకు సూచించారు. ప్రజలు సమస్యలు తెలుసుకుని ప్రభుత్వం నుండి పథకాలను అందించడంలో తమ వంతు సహాయ సహాకారాలు అందిస్తామని ఆయన అన్నారు.

## రుణమాఫి అమలులో ప్రభుత్వం వైఫల్యం



**ప్రభాతవార్త కన్నాయిగూడెం:**
తెలంగాణా రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం 2018 ఎలక్షన్ హామిలో భాగంగా రైతులకు లక్షలోపు రుణమాఫి చేస్తామని విఫలమయ్యారని ములుగుజిల్లా టీపీసీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ సాంబశివరావు అన్నారు. ఈ సంవత్సరం ఆగష్టు 14 నుండి లక్షలోపు రుణమాఫి చేస్తున్న క్రమంలో రాష్ట్రంలో సగానికి పైగా రైతుల ఖాతాల్లో రుణమాఫి కాకపోవడంతో రైతన్నలు ఆందోళనలో చెందుతున్నారని అన్నారు. అలాగే లక్షలోపు బాంకులో బ్యాంకులో అప్పు ఉన్న రైతులకు కూడా పూర్తిగా రుణమాఫి కాలేదు మొదటగా 99.999 వరకే మాఫి అని చెప్పి తర్వాత లక్షవరకు మాఫీ చేస్తున్నాం అన్నారు. అసలు లక్షలోపు ఉన్న రైతులకే ఇంకా సగం మందికి మాఫీ జరగాల్సి ఉండగా అది ప్రభుత్వం పక్కకు పెట్టడం జరిగిందన్నారు. రైతులు బ్యాంకుల వద్దకు వెళ్లి బ్యాంకు అధికారులను అడుగుతే తమకేం తెలిదంటున్నారని దీనితో రైతన్నలు ఎవరికి చెప్పుకోవాలో తెలియక దిక్కుతోచని స్థితిలో రైతన్నలు ఉన్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు రైతుల సమస్యను అర్థం చేసుకోని బ్యాంకు అధికారులను వ్యవసాయ అధికారులను సంప్రదించి ఇప్పటికి మాఫీ వర్తించని రైతులను గుర్తించి తక్షణమే వారికి పరిష్కారం చూపెట్టాలని డిమాండ్ చేశారు.

## వ్యాధులపై అవగాహన కల్పించిన గ్రామ పంచాయితీ సిబ్బంది



**ఏటూరునాగారంరూరల్ ప్రభాతవార్త:**
రామన్నగూడెం గ్రామ పంచాయితీ సిబ్బంది ప్రజలను సీజనల్ వాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, తాగి పడేసిన కొబ్బరి బోండాలు, పాత టైర్లు, పాత మాస్కులు, వీటి పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలియజేస్తూ, మంచినీళ్ల వేడిచేసి చల్లార్చుకొని తాగాలి, బాత్రుం పోయి వచ్చిన తర్వాత చేతులను సబ్బుతో శభ్రంగా కడుక్కోవాలి, జ్వరము వచ్చినచో ఏటూరునాగారం పీహెచ్‌సి హాస్పిటల్ లేదా ఆశా వర్కులను సంప్రదించి టెస్టులు చేయించుకోవాలి. డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ సీబీసీ రకరకాల వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని గ్రామంలో మైక్ ద్వారా ప్రచారం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దొడ్డ కృష్ణ, గ్రామ కార్యదర్శి పోలురాజు, తదితద గ్రామపంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## రూరల్ డెవెలప్‌మెంట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిభిరాలు



**గోవిందరావుపేట, ప్రభాతవార్త :**
గోవిందరావుపేట, తాడ్వాయి మండలంలోని రూరల్ డెవెలప్‌మెంట్ వారి ఆధ్వర్యంలో పలు గ్రామాలలో శనివారం ఉచిత వైద్య శిభిరాలు నిర్వహించారు. గోనెపెల్లి, వెంగళాపూర్, గుత్తికొయ్యగూడెం, ఇప్పలగడ్డ, సోమలగడ్డ, పస్ర గ్రామాలలో రూరల్ డెవెలప్‌మెంట్ ఆధ్వర్యంలో డా.రమేష్ వైద్యపరీక్షలు చేసి 96 మంది వ్యాధిగ్రస్తులకు బీపీ, షుగర్, రక్తహీనత, మలేరియా, వైరల్ ఫీవర్, పరీక్షలు చేసి మందులు పంపినీ చేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డా.రమేష్ మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాకాలం సీజన్ కావడంతో, వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నందున వ్యక్తిగత పరిసరాలు పరిశుభ్రత పాటించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో హెచ్‌వో లక్ష్మి, హెచ్‌వో తిరుమల, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బహుజన భరోసా సభను విజయవంతం చేయాలి



**ఏటూరునాగారం రూరల్, ప్రభాతవార్త :**
మండల కేంద్రంలో బీఎస్పీ మండల అధ్యక్షులు ఏంపెల్లి రాజు ఆధ్వర్యంలో వెంకటాపురం, చిన్నబోయినపల్లి, షాపల్లి గ్రామాలలో ములుగు జిల్లా బీఎస్పీ నాయకులు పర్యటించారు. ముఖ్య అతిదిగా విచ్చేసిన బీఎస్పీ ములుగు జిల్లా ప్రదాన కార్యదర్శి కాడపాక రాజశేఖర్‌వర్మ హాజరై మండలంలో సెప్టెంబర్ 23న జరిగే బహుజన భరోసా సభ నిర్వహిస్తున్న సందర్భంగా ఈ సభకు భారీ సంఖ్యలో బహుజనులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో ఏనుగు గుర్తుకు ఓటు వేసి మన నాయకుడిని అసెంబ్లీకి పంపించి, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల జనాభా నిష్పత్తి ప్రకారం వాటా కల్పించే ఏకైక పార్టీ బహుజన సమాజ్ పార్టీ అని ములుగు జిల్లా అసెంబ్లీ ఇంచార్జ్ గడ్డం భిక్షపతిగౌడ్ అన్నారు. మన బ్రతుకులు మనకు పుట్టబోయే బిడ్డల బ్రతుకులు మారాలంటే, బీఎస్పీ ఆపీర్ట అధికారంలోకి వస్తేనే సాద్యం అని బీఎస్పీ ములుగు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి ఈసం హరికృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో బీవీఎఫ్ ములుగు జిల్లా కన్వీనర్ వావిలాల కిషోర్, బీవీఎఫ్ మండల కన్వీనర్ దేపాక సాగర్, బీఎస్పీ ఏటూరునాగారం మండల నాయకులు పరిదల ప్రభు, చిర్రరాజు తదితరులు పాల్గొన్నారు.

## దుంపలగూడెంలో పోషణ మహోత్సవం



**గోవిందరావుపేట, ప్రభాతవార్త :**
మండలంలోని లక్నవరం పంచాయతీ దుంపెల్లిగూడెం గ్రామంలో ఐసీడీఎస్ అంగన్‌వాడీ సెంటర్ ఆధ్వర్యంలో శనివారం పోషణ మాసోత్సవం కార్యక్రమాన్ని అంగన్‌వాడీ టీచర్ దీప ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బాలింతలకు కిశోర బాలికలకు గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారాన్ని పరిశుభ్రత తల్లిపాలకు ప్రాధాన్యత, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పీ.సరిత, వీ.సుగుణ, టీ.శ్వేత, అరుణ, దీప్తి, డీ.శిరీష,, తదితరులు పాల్గొన్నారు.

# నిత్యావసర ధరలు అదుపు లేకుండా పెంచుతున్నారు

-సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పోలం రాజేందర్ -కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేఖ విధానాలపై నిరసన



కాటారం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

నిత్యావసర ధరలు అదుపు లేకుండా పెరిగిపోతున్నాయని సిపిఎం జిల్లా క్యాదర్శి వర్గ సభ్యులు పోలం రాజేందర్ తెలిపారు. శనివారం కాటారం మండలంలోని దంతాలపల్లిలో గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇలాంటి సమస్యలన్నింటిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున సమరశీల పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పోలం చిన్న రాజేందర్, ఆకుల లలిత, బెల్లంకొండ రాజు, పోలం సమ్మయ్య, మోల్లు రమా, గ్రామస్థులు పాల్గొన్నారు.




## బాధితున్ని పరామర్శించిన చల్ల నారాయణ రెడ్డి



కాటారం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రానికి చెందిన బొడ్డు బాపు ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స అనంతరం ఇంటికి చేరుకున్నారు. కాగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, పిఎసిఎస్ ఛైర్మన్ చల్ల నారాయణ రెడ్డి వారి ఇంటికి వెళ్లి బొడ్డు బాపును పరామర్శించి ప్రమాదం జరిగిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని భరోసా కల్పించారు. వారితో పాటు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా కాళోజి జయంతి వేడుకలు



మొగుళ్లపల్లి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

మండలకేంద్రంలోని మహాత్మా జ్యోతిభా గురుకుల పాఠశాలలో కాళోజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..కాళోజీ తన రచనల ద్వారా ప్రజలలో చైతన్యం తీసుకువచ్చారన్నారు. తెలంగాణ సాధన కొరకు ఆరోజులలో ఉద్యమించిన వ్యక్తి అని, ఇతర ప్రాంతాల వారి మోసాన్ని ప్రజలకు తెలిపిన గొప్ప ప్రజావాది అని, పుట్టుక, చావు నీది బ్రతుకవతా దేశానిదని చెప్పిన వ్యక్తి కాళోజీ నారాయణ రావు అని అన్నారు. ఈకార్యక్రమంలో ఏటీపీలు పాపారావు, రాజేందర్, డిప్యూటీ వార్డెన్ అపర్ణ, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మేనిఫేస్టో ఛైర్మన్‌గా శ్రీధర్‌బాబు

కాటారం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల మేనిఫేస్టో ఛైర్మన్‌గా ఏఐసిసి కార్యదర్శి, మాజీమంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు నియమితులయ్యారు. ఈమేరకు శనివారం ఏఐసిసి ప్రకటనలో పేర్కొంది. కాగా శ్రీధర్‌బాబుకు మంథని నియోజకవర్గంకు చెందిన ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండలాల నాయకులు, కార్యకర్తలు, అన్ని విభాగాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## డిగ్రీలో అడ్మిషన్లకు ధరఖాస్తులు చేసుకోండి

గూడూరు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

మహాత్మా జ్యోతీబా పూలే బిసి సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో ఈ విద్యా సంవత్సరంలో అడ్మిషన్ల కొరకు ధరఖాస్తులు చేసుకోవాలని మండలంలోని మ ద్రిమిట్ట శివారులో నిర్వహిస్తున్న ఎంజెబిపి బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్వేత కోరారు. ఈ సంవత్సరం నుండి డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసి తరగతులు నిర్వహించనున్న క్రమంలో కొత్తగా అడ్మిషన్లు ఇస్తున్నట్లు తెలిపారు. బిఎ (ఇపిహెచ్), బి కాం (సిఎ), బిఎస్‌సి (ఎంపిసిఎస్), బిఎస్‌సి (బిజడ్‌సి)లలో మొదటి సంవత్సర ప్రవేశాలకు ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై ఉన్న విద్యార్థినులు ధరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. విద్యార్థినులు తమ ధరఖాస్తులను నేరుగా తమ పాఠశాలలో అందజేయాలని కోరారు. అవసరమైన వివరాల కొరకు 9966384839 మొబైల్ నంబర్‌కు సంప్రదించి కూడా తెలుసుకోవచ్చని ప్రిన్సిపాల్ స్వేత తెలిపారు. ఈ అవకాశాన్ని ఇంటర్ పూర్తి చేసిన బిసి బాలికలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## బిసిల సింహగర్జనను విజయవంతం చేయాలి



కేసముద్రం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియం మైదానంలో ఈనెల 10న నిర్వహిస్తున్న బిసిల సింహగర్జనకు జిల్లా నుండి బిసిలు పెద్దెత్తున తరలిరావాలని బిసి సంఘాల రాష్ట్ర నాయకుడు వద్దిరాజు కిషన్ కోరారు. కేసముద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జనాభాలో అత్యధిక శాతం ఉన్న బిసిలు ఊక్యంగా ఉండి రాజ్యాధికారం సాధించే దిశగా అడుగులు వేయాలన్నారు. ఈ సమావేశంలో బిసి నాయకులు నీలం దుర్గేష్, బిసి సంక్షేమసంఘం జిల్లా అద్యక్షుడు గుండగాని వేణు, వర్కింగ్ ప్రసిడెంట్ చందా గోపి, నాయకులు మోడం రవీందర్‌గౌడ్, లింగాల పిచ్చయ్య, రాపోలు శ్రీనివాస్, ఎదరబోయిన సూరయ్య, దీకొండ వెంకన్న, గుల్లపల్లి రాజేష్, గొల్లపల్లి వీరస్వామి, చీకటి యాలాద్రి, వెంకన్న, నరేష్ పాల్గొన్నారు.

## కేసముద్రంలో తెలుగుభాషా దినోత్సవం

కేసముద్రం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

కేసముద్రం పట్టణంలోని శ్రీవివేకవర్ధిని హైస్కూల్‌లో శనివారం ప్రజాకవి కాళోజి జయంతి సందర్భంగా తెలుగుభాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ యాకాంతంగౌడ్ మాట్లాడుతూ కాళోజి తన రచనలతో తెలంగాణ యాసలోని మాధుర్యాన్ని ప్రజలకు పంచాడన్నారు. తన కవితలతో తెలంగాణ ప్రజల్లో ప్రతే ్యక రాష్ట్ర ఆకాంక్షను రగిలించిన మహానుభావుడన్నారు. ఈ సందర్భంగా కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## బాధితులను పరామర్శించిన జడ్పీటీసీ సాగర్



చిట్యాల, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

మండలకేంద్రంలోని రాంనగర్ కాలనీకి చెందిన పిడుగుపాటు బాధితులు మైదం ఉమ, పర్లపల్లి భద్రమ్మలను చిట్యాల జడ్పీటీసీ గొర్రె సాగర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆరెపల్లి మల్లయ్యలు పరామర్శించారు. గత ఐదు రోజుల క్రితం కురిసిన వర్షాలకు పిడుగుపడి ఇద్దరు మహిళా కూలీలు మృతి చెందగా మరో ఇద్దరు తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్నారు. ఈమేరకు బాధితులను జడ్పీటీసీ సాగర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్లయ్య పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే గిద్దముత్తారం గ్రామానికి చెందిన శుద్ధమల్ల సతీష్ అనారోగ్యంతో చికిత్స పొందుతుండగా బాధితున్ని పరామర్శించినట్లు వారు తెలిపారు.

## జిల్లా ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా నరేష్



మొగుళ్లపల్లి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

సహ చట్టం రక్షణ వేదిక ఆధ్వర్యంలో ఉత్తమ జిల్లా స్థాయి పంచాయతీ కార్యదర్శిగా ఎన్నికైన మొగుళ్లపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి దాస్యపు నరేష్‌కు శనివారం పురస్కారం బహుకరించారు. ఈసందర్భంగా సహచటటనం రక్షణ వేదిక జిల్లా అధ్యక్షుడు చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్ మాట్లాడారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వివిధ శాఖల ప్రభుత్వ అధికారులకు ఉత్తమ జిల్లా స్థాయి అవార్డు పురస్కారంతో గత కొంతకాలంగా సత్కరిస్తు వస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ మోటే ధర్మారావు, ఉపసర్పంచ్ పడిదల సరోజన-బాబురావు, ఎంపిటీసీ ఎర్రబెల్లి వనిత-పున్నంచందర్ రావు, వార్డు సభ్యులు చిలుకమారి శ్రీనివాస్, ఆకుల వీరన్న, బత్తిని నరహరి, శనిగరపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో సేవాలాల్ జెండా ఆవిష్కరణ

మహముత్తారం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సేవాలాల్ సమితి సంఘం 9సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సేవాలాల్ జెండాను ఆవిష్కరించినట్లు శనివారం తెలిపారు. ఈకార్యక్రమంలో భూక్య సురేష్ నాయక్, ఆలోతు రుబ్బిన్ నాయక్, హట్కర్ దేవ్‌సింగ్ నాయక్, అజ్మీరా జైరాజ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వీసీ, రిజిస్ట్రార్‌ని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం బర్తరఫ్ చేయాలి

**- కేయూ విద్యార్థి జేఏసీ డిమాండ్**

**ఎడ్యుకేషన్ కేయూ, సప్టెంబరు 9 ప్రభాతవార్త :**

పీహెచ్‌డీ ఫలితాల్లో జరిగిన అవకతవకలు ప్రశ్నించిన విద్యార్థులపైన దాడిచేయించి కేయూ వీసీ, రిజిస్ట్రార్‌లను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం బర్తరఫ్ చేయాలని విద్యార్థి సంఘాల ఐకాస ఆద్వర్యంలో శనివారం మూడవ రోజు దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు పాల్గొని విద్యార్థులకు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు తెలంగాణ కోసం ఉద్యమ కేంద్రాలు అయిన యూనివర్శిటీలను ప్రభుత్వం పట్టించుకోకపోవడం కాక పీహెచ్‌డీ ఫలితాల్లో పలు అనుమానాలను నివృత్తి చేయాలని ప్రశ్నించిన విద్యార్థులపై అక్రమంగా కేసులు పెట్టించి యూనివర్శిటీ పరిధిలో ఉన్న పోలీస్‌స్టేషన్ కాకుండా టాస్క్‌ఫోర్స్ ఆఫీసుకు తీసుకెళ్లడం కేయూ వీసీ తాటికొండ రమేస్ చేసిన దుర్మార్గ చర్య అన్నారు. పోలీసులు కూడా కేయూ అధికారులకు వత్తాసుగా ఉంటూ విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేయడం తగదన్నారు. ప్రభుత్వం ఉన్న స్థానిక మంత్రులు, ఎమ్మెల్యేలు విద్యార్థుల విషయమై వెంటనే స్పందించి సమస్య పరిష్కరించాలని హెచ్చరించారు. 12న విద్యార్థి సంఘాల జేఏసీ చేపట్టిన బంద్‌ను వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, వర్తక వాణిజ్య వ్యాపార ప్రజలు సంపూర్ణంగా మద్దతు పలికి విద్యార్థులకు అండగా నిలువాలన్నారు. కార్యక్రమం లోఏఐవై ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వలి ఉల్లాఖాద్రి మాట్లాడుతూ ప్రభుత్వం వీసీ, రిజిస్ట్రార్‌లను బర్తరఫ్‌చేసి కేయూను కాపాడాలని విజ్ఞప్తిచేశారు. ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్ మాట్లాడుతూ పల్లా రాజేవ్వర్‌రెడ్డి తొత్తు వీసీ రమేష్, రిజిస్ట్రార్‌లు విద్యార్థుల మీద దాడులు చేయించడం దుర్మార్గం అని, తక్షణమే



రాజీనామా చేసి యూనివర్శిటీ వదిలి వెళ్లాలని హెచ్చరించారు. దీక్షా కార్యక్రమంలో గాయపడిన విద్యార్థులు మాచర్ల రాంబాబు, అరెగంటి నాగరాజు, అంకిల్ల శంకర్, మట్టెడ కుమార్ పాల్గొనగా కార్యక్రమంలో కేయూజాక్ చైర్మన్ తిరుపతియాదవ్, పీడీఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి విజయ్‌కన్నా, టీజీవీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడ రంజిత్‌కుమార్, బీఎస్‌పీ రీజియన్ కోఆర్డినేటర్ కన్నం సునీల్, గుగులోతు రాజునాయక్, మొగిలి వెంకట్‌రెడ్డి, తీగల ప్రేం సుందర్, నిమ్మల రాజేష్, పల్లకొండ సతీష్, ఎండి.పాషా, వడ్డెపల్లి మధు, బొచ్చు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రబెల్లి వరద రాజేశ్వర్ రావుపై అక్రమ కేసులు పెట్టడం సరికాదు

**-కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మల్లిపాక సమ్మయ్య**

**రాయపర్తి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు ఎర్రబెల్లి వరద రాజేశ్వర్ రావుపై అక్రమ కేసులు పెట్టడం సరికాదని కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మల్లపాక సమ్మయ్య అన్నారు.శనివారం వర్ధన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో పాల్గొని మాట్లాడుతూ పర్వతగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు పిన్నింటి అనిల్ రావు, జాటోతు శ్రీనివాస్‌లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి వరద రాజేశ్వర్ రావుపై అక్రమ కేసులు పెట్టించడం పద్ధతి కాదని అన్నారు.కాంగ్రెస్ పార్టీలో కోవార్ట్ రాజకీయలకు



పాల్పడి నియోజకవర్గానికి ఏ నాయకుడు వస్తే ఆ నాయకుని వద్ద ప్యాకేజీలు మాట్లాడుకొని తిరుగే మీరు సీనియర్ నాయకులు అయిన వరద రాజేశ్వర్ రావులను విమర్శించే స్థాయి మీది కాదని అన్నారు.కెఆర్ నాగరాజు పోలీస్ పలుకుబడి ఉపయోగించి ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టించడం ఎంత వరకు సమంజసం అని అన్నారు.ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీని దుర్వి నియోగ పరచడం సబబు కాదని అన్నారు. కాంగ్రెస్ నాయకులు కేఆర్ నాగరాజు చేస్తున్న చిల్లర వేషాలు ప్రజలు గమనిస్తున్నారని ప్రజలలో ఎలా తిరుగుతారు అని ప్రశ్నించారు. పార్టీలో చేరి నెల కుడా కాలేదు మీరు పోలీస్ బుద్ధి పోనించుకోలేదని అన్నారు.పర్వతగిరి మండల ప్రజలు పిన్నింటి అనీల్ రావు, జాటోతు శ్రీనివాస్, కేఆర్ నాగరాజులను నమ్మే స్థితిలో లేరని తెలిపారు.దీనికి ఎంపీటీసీలు ఇచ్చిన స్టేట్‌మెంట్ నిదర్శనం అన్నారు.ఈ సమావేశంలో ఎస్సీ సెల్ సీనియర్ నాయకులు ఎర్ర ప్రేమ్ రాజు, ఎస్సీ సెల్ మండల నాయకులు బంగారు సదానందం, ఎర్ర శ్రీకాంత్, చెదల శోభన్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థికి ఎమ్మెల్యే అరూరి అర్థిక సహాయం



**పర్వతగిరి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**

పర్వతగిరి మండలం అన్నారం గ్రామానికి చెందిన గొల్లపల్లి మహేందర్ కుమార్తె గొల్లపల్లి అశ్విత శ్రీకి అగర్తలలోని ఎన్ఐటిలో సీటు సాధిం చింది.అయితే కళాశాల ఫీజు చెల్లించేందుకు తగిన ఆర్థిక స్తోమత లేక ఇబ్బంది పడుతున్న విషయం ఎమ్మెల్యే దృష్టికి వచ్చిన వెంటనే స్పందించిన అరూరి గట్టుమల్లు మెమోరియల్ ఫౌండేషన్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు,వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అరూరి రమేష్, ఆరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ద్వారా కళాశాల ఫీజు నిమిత్తం 32 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని విద్యార్థిని తండ్రికి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు.

## మహిళా సమాఖ్యల వార్షిక సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే ఆరూరి

**పర్వతగిరి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**



కల్లెడ,అన్నారం గ్రామాల్లో శనివారం జరిగిన మహిళా సమాఖ్యల వార్షిక సదస్సులో ముఖ్య అతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పాల్గొన్నారు.మహిళా భవన నిర్మాణాలకు ప్రొసీడింగ్ కాపీలను ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ప్యాక్స్ చైర్మన్‌లు, పార్టీ శ్రేణులు, జిల్లా పరిషత్ కో ఆప్టేట్ సభ్యులు మహమ్మద్ సర్వర్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకు గృహ లక్ష్మి పథకం వర్తింపజేస్తాం

**పరకాల,ప్రభాతవార్త:**



అర్హులైన నిరుపేదలందరికి దశల వారిగా గృహలక్ష్మి పథకం వర్తిం పజేస్తామని మున్సిపల్ 5,15 వ వార్డు కౌన్సిలర్లు గొర్రె స్రవంతి రాజు,చందుపట్ల సుజాత సాయితిరుపతిరెడ్డిలు అన్నారు.శనివారం మున్సిపల్ 5 వ వార్డులో గృహలక్ష్మి పథకంలో ఎంపికైన లబ్దిదారునికి సంబందించిన నూతన గృహ నిర్మాణం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎవరూ నిరాశ్రయులు ఉండకుండా అందరికి గూడు కల్పించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గృహలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టారని ధశల వారిగా ఈ పథకంలో ఎంపిక చేస్తామని ఎవరూ ఆందోళన చెందవద్దని అన్నారు. 15 వ వార్డు అద్యక్షుడు పోచనపల్లి నాగరాజు,అజిమియా,బెజ్జంకి కర్ణాకర శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 18వరకు కేయూకు సెలవులు

**ఎడ్యుకేషన్ కేయూ, సప్టెంబరు 9 ప్రభాతవార్త :**

కాకతీయ యూనివర్శిటీ క్యాంపస్ కళాశాలలకు హాస్టల్స్‌కు ఈనెల 18వరకు సెలవులు పొడిగిస్తూ యూనివర్శిటీ రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు ఉత్తర్వులుజారీచేశారు.

## షైన్ పాఠశాలలో మాతృభాషా దినోత్సవం

**ఎడ్యుకేషన్ కేయూ, సప్టెంబరు 9 ప్రభాతవార్త :**



నయీమ్‌నగర్‌లోని షైన్ పాఠశాలలో కాళోజి జయంతి, మాతృభాషా దినోత్స వాన్ని ప్రిన్సిపాల్ కవితారాణి శనివారం ఘనంగా నిర్వహించారు. షైన్ విద్యాసంస్థల అధినేత మూగల కుమారస్వామి పాల్గొని మాట్లాడుతూ మాతృభాషా గొప్పతనాన్ని ప్రజాకవి కాళోజి గురించి వివరించారు. ప్రిన్సిపాల్ ఈసందర్భంగా తెలుగు భాషా ఉపాధ్యాయులను సన్మానించారు.




## ఆరవ రోజుకు చేరిన కేయూ రిలే నిరాహారదీక్షలు

**ఎడ్యుకేషన్ కేయూ, సప్టెంబరు 9 ప్రభాతవార్త :**



యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులర్ చేయాలని ప్రభుత్వ డిగ్రీకళాశాల అసోసియేట్ ప్రొ.జిల్లా సెక్రటరీ డాక్టర్ సిహెచ్.రాజు డిమాండ్‌చేశారు. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 1445మంది కాంట్రాక్టు అధ్యాపకులందరిని రెగ్యులరైజ్ చేయాలని చెప్పి కాకతీయ యూనివర్శిటీ తెలంగాణ ఆల్ యూనివర్శిటీస్ కాంట్రాక్టు టీచర్‌జేఏసీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోధ్ డిమాండ్ చేశారు. శనివారం కేయూలోని పరిపాలన భవనం ముందు టెంట్ వేసి నిరసన కార్యక్రమాన్ని తెలంగాణ ఆల్ యూనివర్శిటీస్ కాంట్రాక్టు టీచర్‌జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో శ్రీధర్‌కుమార్ లోధ్ మాట్లాడుతూ గత 131రోజులనుంచి వివిధ రకాలుగా ఆందోళన, పోరాటాలు చేస్తున్నాకానీ ప్రభుత్వం దిగరాకపోవడం మూలంగా గత్యంతరం లేనిపరిస్థితుల్లో ఈ టెంట్ వేసి నిరసన తెలియచేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి యూనివర్శిటీలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులు అందరిని రెగ్యులరైజ్ చేయాలని చెప్పి పిలుపునిచ్చారు. సామాజిక కార్యకర్త ఎస్.రాజమౌళి మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని చెప్పిందని ఆ హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్‌చేశారు. ఈరోజు దీక్షలో డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ కవిత, డాక్టర్ చంద్రశేఖర్ కూర్చోగా కార్యక్రమంలో ఆర్డిప్రసాద్, డాక్టర్ దామెర భిక్షపతి, డాక్టర్‌నాగయ్య,డాక్టర్ రవికుమార్, బ్రహ్మయ్య, రాజమౌళి, సుధాకర్, డా.కల్పన డాక్టర్ చీకటి శ్రీనివాస్, డాక్టర్ వీణ, డా.మధు, తూర్పాటి వెంకట్, మంజుల, సత్యజుల, డాక్టర్ లక్ష్మారెడ్డి, డాక్టర్ బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో ఎంబీఏ ఎంసీఎ కౌన్సిలింగ్ ప్రారంభం

**ఎడ్యుకేషన్ కేయూ, సప్టెంబరు 9 ప్రభాతవార్త :**



యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో టీఎస్ ఐసెట్‌కు సంబందించిన ఎంబీఎ ఎంసీఎ కౌన్సిలింగ్‌ను కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య ప్రారంభి ంచారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అంజన్‌రావు ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

## కేసీఆర్ చేతిలో మోసపోయిన తెలంగాణ పుస్తకం ఆవిష్కరణ



**ఎడ్యుకేషన్ కేయూ, సప్టెంబరు 9 ప్రభాతవార్త :**

కేయూ ఆచార్యులు తెలంగాణ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ ఆచార్య మంద అశోక్‌కుమార్ అధ్యక్షతన హైదరాబాద్‌లో కేసీఆర్ చేతిలో మోసపోయిన తెలంగాణ అనే పుస్తకం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పాల్గొని పుస్తకం ఆవిష్కరించి మాట్లాడుతూ గత తొమ్మిదేళ్ల కాలంలో కేసీఆర్ చేతిలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో ఏవిధంగా మోసపోయాయో ప్రజలను ఏవిధంగా వంచించారో అనే విషయాన్ని పుస్తకం క్లుప్తంగా వివరించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఇంటలెక్చువల్ ఫోరం సంఘం బాధ్యులు ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నష్టపరిహారం అందే వరకు పోరాటం చేస్తాం

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తిరుపతి రెడ్డి**



**నల్లబెల్లి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**

అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులందరికీ న్యాయం జరిగి పరిహారం అందే వరకు పోరాటం చేస్తామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని శనిగరం క్రాస్ 365 జాతీయ రహదారిపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ వడగండ్ల వర్షానికి పంటలు నష్టపోయిన రైతులందరికీ నష్టపరిహారం అందించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన దుయ్యబట్టారు. అధికార పార్టీ నాయకులకు కార్యకర్తలకు భూమి లేకున్నా కనీసం వ్యవసాయం చేయని వారికి సైతం పంట నష్టపరిహారాన్ని ఇవ్వడం సిగ్గుచేటని అన్నారు. అధికారులు నష్టపోయిన పంటలను పరిశీలించకుండానే స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాలతో అధికార పార్టీ నాయకుల ఇళ్లలో కూర్చొని వారు చెప్పిన వారి పేర్లను రాయడం జరిగిందని ఆయన దుయ్యబట్టారు. ఆరు కాలం కష్టపడి పండించిన పంటలు నష్టపోయిన రైతులను మోసం చేయడమే కాక కాంగ్రెస్ పార్టీ రాజకీయం చేస్తుందని పత్రికా సమావేశాలు పెట్టడం సిగ్గుచేటని అన్నారు. ఇప్పటికైనా నష్టపోయిన రైతులను గుర్తించి వారికి న్యాయం జరిగేలా చూడాలని లేనిపక్షంలో అధికారులను గ్రామాల్లో తిరగనీయమని హెచ్చరించారు. లేనిపక్షంలో రైతులకు అండగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామన్నారు. రాస్తారోకో జరుగుతుండడంతో జాతీయ రహదారిపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి. అనంతరం రాస్తారోకో జరుగుతున్న విషయాన్ని తెలుసుకున్న నర్సంపేట గ్రామీణ సిఐ పి కిషన్ అక్కడికి చేరుకొని నాయకులు కార్యకర్తలతో మాట్లాడడంతో వారు రాస్తారోకో విరమించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, ఇస్తారు శేఖర్, పెంతల కోమరారెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సురేష్, బాబు సింగ్, రఘుపతి, రాజిరెడ్డి, సర్పంచ్ కట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

## సంక్షేమ పథకాలు నిరుపేదలకు వరం

**-ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**



**దుగ్గొండి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నిరుపేదలకు వరం లాంటివని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని గుజ్జేల్లపల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీల నుండి పెద్ది సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామగ్రామాన బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసే విధంగా నిరంతరం ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను కంటిరెప్పలా కాపాడుకుంటామన్నారు. పథకాలతో ప్రతి నిరుపేదను ఆదుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాట్ల భద్రయ్య, పొన్నం మొగిలి, ఇమ్మడి యుగేందర్, ఇట్టబోయిన స్వామి, మనోహర్, తోటకూరి రాజు, మంద ఈశ్వరయ్య, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాళోజీ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి



**దుగ్గొండి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**

కాళోజీ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని ప్రిన్సిపాల్ మోతె రాజ్‌కుమార్ అన్నారు. మండలంలోని గిర్నిబావి మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల్లో శనివారం కాళోజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి చిత్రపటానికి పూలమాలవేసి తెలంగాణ మాండలిక భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం ఆదర్శవాని పాఠశాల్లో కాళోజీ జయంతి వేడుకలను ఘనంగా చేశారు. ఈ కార్యక్రమంలో కూరోజు దేవేందర్, మురళీ, సుశీల, బ్రహ్మం, నాగనబోయిన రవి, సుధాకర్, దేవేందర్, ప్రభాకర్, సోమరాణి, సురేష్, బషీర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ముగిసిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**-స్వామి వారి ఊరేగింపు పల్లకి మోసిన ఎమ్మెల్యే పెద్ది**



**నల్లబెల్లి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**

త్రైత సిద్ధాంత భగవద్గీత నిర్వాహకుల ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు మండలంలోని రామతీర్థం గ్రామంలో శనివారం అట్టహాసంగా ముగిసాయి. నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని పురవీధులలో స్వామివారిని పల్లకితో ఊరేగింపు నిర్వహించగా ఆ పల్లకిని ఎమ్మెల్యే పెద్ది కొద్దిదూరం మోసుకు వెళ్లారు. అనంతరం నిర్వాహకులు భక్తి పాటలు ఆలపించడంతోపాటు నారాయణమూర్తి శ్లోకాలను పఠనం చేశారు. ఈ కార్యక్రమంలో మౌలాబాద్ కమిటీ సభ్యులు మడకం కృష్ణవేణి రవి, నాయకులు, ఎంపీపీ ఊడుగుల సునీత ప్రవీణ్ గౌడ్, వైస్ ఎంపీపీ గందె శ్రీలత శ్రీనివాస్ గుప్తా, మాజీ ఎంపీపీ బానోతు సారంగపాణి, స్థానిక ఎంపీటీసీ బొళ్ల శ్రీలత రమేష్, సర్పంచ్ కలకోటి కిరణ్, ఉప సర్పంచ్ చాంద్ పాషా, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో మావో వర్ధంతి

**కొత్తగూడ సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**

సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ పాఖాల కొత్తగూడ సబ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పాలడు కృష్ణ స్మారక భవనంలో చైనా విప్లవ యోధుడు మావో 47వ వర్ధంతి సందర్భంగా శనివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా విప్లవ జోహార్లు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ భూర్క వెంకటయ్య మాట్లాడుతూ మావో న్యాయకత్వ విప్లవం విజయవంతం చేసి ప్రపంచ దేశాలకు విప్లవ వారసత్వాన్ని అందించిన గొప్ప విప్లవ కమ్యూనిస్టు అని ఆయన అన్నారు. బూర్జువ పాలకవర్గ పార్టీలు అనుసరిస్తున్న దోపిడి విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని అంతిమంగా భూమి భుక్తి దేశ విముక్తి కొరకు ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐకెఎంఎస్ మండల ప్రధానకార్యదర్శి యాదగిరి యుగేందర్, పార్టీ నాయకులు దేవులపల్లి మంగన్న, జిట్టబోయిన వీరేశం, దిడ్డి సరోజన, రమ, స్వప్న, లచ్చిరాం, మంగ్య తదితరులు పాల్గొన్నారు.



## పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**

ఎలాంటి వివక్షత లేకుండా పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తుందని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కంది కృష్ణారెడ్డి అన్నారు. ఈ మేరకు స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. పంట నష్టపరిహారం మంజూరులో అవకతవకలు జరిగాయి అంటూ కాంగ్రెస్ పార్టీతో పాటు మరికొంతమంది చేసిన ధర్నా ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా కేవలం ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కృషితో నర్సంపేటలో రైతులకు పరిహారం మంజూరు అయిందన్నారు. ఇందులో రాకుండా ఉన్న రైతులకు ప్రభుత్వం మరో అవకాశం ఇచ్చిందన్నారు. అంతే తప్ప ఇలా తప్పుడు ఆరోపణ చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయన్నారు. ఈ సమావేశంలో రైతుబంధు మండల కన్వీనర్ బుర్రి తిరుపతి, జడ్పి కో ఆప్షన్ సభ్యులు ఎండి రఫీ, జిల్లా డైరెక్టర్ తూటి శ్రీనివాస్, సొసైటీ చైర్మన్ రవి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మల్లయ్య రామ్‌రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాస్, రాజన్న, శ్రీధర్ రెడ్డి, ఉపేందర్, సతీష్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## యువత ఓటరు నమోదుకు మరో అవకాశం

**-తాసీల్దార్ ఫణి కుమార్**



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**

18 సంవత్సరములు నిండిన యువతి యువకులు ఓటరు నమోదుకు ప్రభుత్వం మరో అవకాశం కల్పించినట్లు తాసీల్దార్ ఫణికుమార్ తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఆక్టోబర్ 1 వరకు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఆక్టోబర్ 19 లోగా ఓటర్‌గా నమోదు చేసుకొనుటకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ అవకాశం ఇచ్చినందున మీరందరూ మీ సేవా కేంద్రాల వద్ద గాని, బిఎల్ఓ ఆప్ నందు గాని లేదా ఓటర్స్.ఈసీఐ.గౌట్.ఇన్ నందు గాని ఓటు హక్కు కొరకు మీ ఆధార్ కార్డు మరియు మీకు సంబంధించిన పదవ తరగతి మెమో, స్టడీ సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలను ఫారం-06తో జతపరిచి అప్లికేషన్ చేసుకోగలరని తహశీల్దార్ పేర్కొన్నారు.

## ఏఈఓను దూషించిన వ్యక్తిపై కేసు నమోదు

**ఖానాపూర్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏఈఓ విధులు నిర్వర్తిస్తున్న తపురి సంధ్యని విధులు నిర్వర్తిస్తున్న సమయంలో ఖానాపూర్ గ్రామానికి చెందిన రైతు వేములపల్లి వెంకట ప్రసాద్ రావు తన వ్యవసాయ భూమికి పంట నష్టపరిహార చెక్కు రాలేదని ఏఈఓ వద్దకు వచ్చి ప్రశ్నించి, దురుసుగా ప్రవర్తించి, కులం పేరుతో దూషించి, అవమానించాడని ఏఈఓ ఫిర్యాదు చేయగా అతని మీద ఎస్సీ,ఎస్టీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మాధవ్ తెలిపారు.

# సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రాభివృద్ధి



### జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి

**వెంకటాపూర్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :** ములుగు నియోజకవర్గం వెంకటాపూర్ మండలం గు ర్రంపేట గ్రామ ప్రజలకు కృతజ్ఞ తతో రుణపడి ఉంటానని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మె ల్యే అభ్యర్థి, ములుగు జడ్పీ చైర్మన్ బడే నాగ జ్యోతి అన్నారు. బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు లింగాల రమణారెడ్డి, స్థానిక సర్పంచ్ మార్క శ్వేత రవీందర్ తో కలిసి గ్రామంలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు బడేనాగజ్యోతిని గెలిపిం చుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. సిఎం కేసిఆర్ నిలబడి ముందు ఉండి నడిపించి ఢిల్లీ నాయకుల మెడలు వంచి తెచ్చిన తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి చేసుకోవాలంటే మళ్లీ కేసిఆర్ ముఖ్యమంత్రి కావాలని ఆమె తెలిపారు. ములుగు ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉన్న నన్ను గెలిపించుకోవాలని ఆమె కోరారు. సిఎం కేసిఆర్ తనను ములుగు బిఆర్ఎస్ అసెంబ్లీ ఎన్నికల అభ్యర్థిగా ప్రకటించినప్పటి నుండి ప్రజలు గొప్పగా ఆదరిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మల్క రమేష్, ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ గౌడ్, మేడారం ట్రస్టుబోర్డు డైరెక్టర్ తండ రమేష్, డిసిసిబి డైరెక్టర్ మాద్గుల రమేష్, రైతు బంధు నాయకులు వీరగాని సాంబయ్య, మాజీ ఎంపీటీసీ బాషబోయిన పోశాలు, నాయకులు మందల శ్రీధర్ రెడ్డి, అంతటి రాము, ముడిగె రాజ్ కుమార్, మేర ఆగయ్య కార్యకర్తలు పాల్గొనగా, మాజీ సర్పంచ్ బొడిగె సదయ్య తండ్రి మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

# ఎస్సీ వర్గీకరణ మద్దతుకై వినతి

### కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్‌కు అందజేత



**ములుగు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :** మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎస్సీ వర్గీకరణకై మద్ధతు కోరుతూ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్‌కు ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా కన్వీనర్ పుల్లూరి కరుణాకర్ ఆధ్వర్యంలో శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమా ర్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి, ములుగు జిల్లా కో ఇంచార్జీ ఏకు శంకర్ మాదిగ హాజరై మాట్లాడుతూ చేవేళ్ల బహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన దళిత గిరిజన డిక్లరేషన్ మనసూ ర్తిగా స్వాగతిస్తూన్నామని, అయితే అందులో మొదటి అంశంమైన ఎస్సీ వర్గీకరణ విషయంలో కాంగ్రెస్ పార్టీ సరైన నిర్ణయం తీసుకోవడం లేదనే భావన సర్వత్ర ఉందనితెలిపారు. 24 సంవత్సరంలో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు చట్టభద్రత కావాలని సుప్రీం కోర్టు ప్రకటించిన తర్వాత ఉభయ రాష్ట్రాల ఎమా ర్పీఎస్ చేసిన అనేక పోరాటాల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ వర్గీకరణ అంశంపై అధ్యయనం చేయడం కోసం ఉషా మెహర కమీషన్ వేసింది కానీ కమీషన్ సూచించిన అంశాలను అమలు చేయడంలో చిత్తశుద్ధి లేదని ఆయన పేర్కొన్నారు. ఈ నెల 18వ తేదీ నుండి 22వ తేదీ వరకు జరుగనున్న అత్యవసర పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకై కాంగ్రెస్ పార్టీ ఎంపీలు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ జిల్లా కో ఆర్డినేటర్ నెమలి నర్సయ్య మాదిగ, ఎంఎస్‌పి జాతీయ నాయకులు జన్ను రవి మాదిగ, ఎంఎస్పీ జాతీయ నాయకులు చత్తీష్‌ఘడ్ రాష్ట్ర ఇంచార్జీ ఇరుగుపైడి మాదిగ, నాయకులు స్వామి మాదిగ, శ్యాం మాదిగ, ప్రసాద్ మాదిగ, మల్లేష్ మాదిగ, రమేష్ మాదిగ, మరాఠి రవీందర్ మాదిగ, అలకొండ కుమార్ మాదిగ పాల్గొన్నారు.

# బిక్షాటన చేస్తూ నిరసన తెలిపిన సమగ్ర శిక్షా ఉద్యోగులు

### న్యాయమైన సమస్యలు వెంటనే పరిష్కరించాలి
### సంఘం జిల్లా కోశాధికారి కుమార్ పాడియా
### ములుగు జిల్లా విద్యాశాఖ జీసీడీఓ జి.రమాదేవి
### టిటియు జిల్లా అధ్యక్షులు ఎమ్డీ. సర్వర్ అహ్మద్



**ములుగు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :** ములుగు జిల్లాలోని విద్యాశాఖ సమగ్ర శిక్షలో ఒప్పంద ఉద్యోగులు రిలే నిరాహార దీక్షలో భాగంగా ఆరో రోజున వినూత్నరీతిలో బిక్షాటన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్షా ఉద్యగుల సంఘం జిల్లా కోశాధికారి కుమార్ పాడియా మాట్లాడుతూ సమగ్ర శిక్షా ఉద్యోగుల న్యాయపరమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగులు బిక్షాటన చేస్తుండగా జిసిడిఓ రమాదేవి రూ. 1000 లు విరాళం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమగ్ర శిక్షా ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరుతూ మద్ధతు తెలిపారు. టిటియు జిల్లా అధ్యక్షులు ఎండీ . సర్వర్ అహ్మద్, పీఆర్టీయు రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెండ్యాల సలేంద్రం మాట్లాడుతూ సమగ్ర శిక్షా ఉద్యోగులకు వెంటనే రూ. 10 లక్షల జీవిత భీమా, రూ. 5 లక్షల ఆరోగ్య భీమా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గత 15 సంవత్సరాల నుండి విద్యాశాఖకు వెన్నెముక లాగా పనిచేస్తున్న ఉద్యోగులందరికీ వెంటనే రెగ్యులర్ చేయాలని తమ సంపూర్ణ మద్ధతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షా ములుగు జిల్లా ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులు భూరెడ్డి విష్ణు, కోశాధికారి కుమార్ పాడియా, సభ్యులు అజ్మీర భరత్ అరుణ్ నాయక్, చిరంజీవి, బిక్షపతి, వెంకటేశ్వర్లు, జీవన ప్రియ, తిరుమల, స్వప్న, ఏపిఓ, సిస్టం అనలిస్టు, టెక్నికల్ పర్సన్, ఎంఐఎస్ కో ఆర్డినేటర్లు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు, సీఆర్పీలు, కేజీబీవీ ఉద్యోగులు, పిటిఐలు, మెసెంజర్లు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

### ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఏళ్ల మధుసూదన్



**ములుగు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :** సమగ్ర శిక్ష పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని ఎస్టీయు ములుగు జిల్లా అధ్యక్షులు ఏళ్ల మధుసూదన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ములుగు జిల్లా కేంద్రంలో ఆయన శనివారం ప్రభాతవార్తతో మాట్లాడుతూ సమగ్ర శిక్ష పరిధిలో పనిచేసే ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, అప్పటి వరకు మినిమమ్ టైమ్ స్కేలు అమలు చేయాలని డిమాండ్లతో ఆందోళన చేస్తున్నా సర్కారు స ్పందించకపోవడం విచారకరమని తెలిపారు. రాష్ట్రంలో సమగ్ర శిక్ష పరిధిలో మొత్తం 27,168 పోస్టులు ఉండగా, దాంట్లో 25,728 మంది కాంట్రాక్టు ఉద్యోగులు పనిచేస్తున్నారని మిగిలిన వారు 1890 మంది ఔట్ సోర్సింగ్ పద్ధతిలో కొనసాగుతు న్నారని అన్నారు. విద్యాభివృద్ధిలో కీలకంగా పనిచేస్తున్నారని స్టేట్ ప్రాజెక్టు ఆఫీస్ నుండి డీఈఓ, ఎంఈఓ ఆఫీ సులో సర్కారు టీచర్లకు, అధికారులకు అనుసంధాన కర్తలుగా వివిధ హోదాలో పనిచేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. గత 15 ఏళ్ల నుండి ప్రాజెక్టులో పనిచేస్తున్న వీరికి జీతం రూ. 11 వేల నుంచి రూ. 25 వేల వరకు ఉండగా, అత్యధిక మందికి రూ. 19,500 వరకు ఉందని, ఇతర రాష్ట్రాల్లో పోలిస్తే ఇది చాలా తక్కువని తెలిపారు. ఇప్పటి వరకు సమగ్ర శిక్ష ప్రాజెక్టులో పనిచేస్తున్న ఎలాంటి బెనిఫిట్స్ లేవని, కేంద్ర ప్రాజెక్టు అయిన సెర్ప్ (వెలుగు) లో పనిచేస్తున్న సిబ్బందిని ఏ విధంగా రెగ్యులరైజ్ చేసిందో అదే విధంగా సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలని మధుసూదన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ములుగు వార్త

## ఎమ్మెల్యే రేగా కాంతారావును కలిసిన పొదెం

### రిటైర్మెంట్ ప్రోగ్రాంకు రావాలని ఆహ్వానం



**ములుగు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :** తెలంగాణ స్టేట్ ట్రైబల్ వెల్ఫేర్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పొదెం క్రిష్ణ ప్రసాద్ బిఆర్ఎస్ ప్రభుత్వ విప్ భద్రాద్రి కొత్తగూడ జిల్లా అధ్యక్షుడు, పినపాక ఎమ్మెల్యే రేగ కాంతారావును, మణుగూరు ఆదివాసీ సంఘాల జేఏసీ జాతీయ కన్వీనర్, ఖమ్మం మాజీ ఎమ్మెల్యే, మాజీ జడ్పీ చైర్మన్ చందలింగయ్య దొరను, తెలంగాణ ట్రైకార్ జీఎం కుంజ శంకర్ రావును, భద్రాచలం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి తెల్ల వెంకట్ రావులను శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రభుత్వ ఉపాధ్యాయ వృత్తి నుండి ముందస్తుగా పదవీ విరమణ పొందానని ఈ నెల 17న ములుగు లీలా గార్డెన్స్‌లో తన రిటైర్మెంట్ ప్రోగ్రాంకు హాజరుకావాలని ఆయన కోరారు. ఆదివాసీ వికాస పరిషత్ జాతీయ సభ్యులు కొమురం లక్ష్మణ్ రావును, ఆదివాసీ నాయకుడు కొమురం నర్సయ్య జ్వరంతో ఉండటంతో గోండు వన సంక్షేమ పరిషత్ అధ్యక్షులు సొంది వీరయ్య అనారోగ్యంతో ఉండటం వలన ఆయన ఇంటికి వెళ్లి మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా ఆయన వెంట మాజీ వైస్ ఎంపిపి కొమురం రామ్మూర్తి, భద్రాద్రి కొత్తగూడెం టిఎస్ టిడబ్ల్యుటియు జిల్లా అధ్యక్షులు కారం సర్వేశ్వర్ రావులు ఉన్నారు.

## బరిగలపల్లిలో అక్షరాస్యత దినోత్సవం

### మాతృభాషను కాపాడుకోవాలి
### ప్రధానోపాధ్యాయులు కొత్తపల్లి పోషన్న



**ములుగు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :** ములుగు మండలంలోని బరిగలపల్లి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం, తెలంగాణ భాషా దినోత్సవం సందర్భంగా కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సరస్వతి మాతకు, కాళోజీ నారాయణ రావుల ఫొటోలకు ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి పూమాలలు వేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కొత్తపల్లి పోషన్న మాట్లాడుతూ విద్యార్థులు వారి తల్లిదండ్రులను, వృద్ధులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని కోరారు. గ్రామాలు, మండలాలు, దేశం సంపూర్ణ అక్షరాస్యత సాధించాలని ఆయన తెలిపారు. సహచర ఉపాధ్యాయుడు మంద రాజు మాట్లాడుతూ కాళోజీ నారాయణ రావు నీ భాషలోనే బ్రతుకు ఉన్నది, నీ యాసలోనే సంస్కృతి ఉన్నదని అనే వారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు పరభాష వ్యామోహంలో పడకుండా మాతృభాషలో చదవుకుంటూ తెలుగు భాషను బ్రతికించుకోవాలని కోరారు. కాళోజీ నారాయణ రావు చనిపోయిన తరువాత తన శరీరాన్ని మెడికల్ కళాశాలకు అప్పగించడం జరిగిందని అన్నారు. ఉపాధ్యాయులు పోరిక రతన్ సింగ్ మాట్లాడుతూ మన తెలంగాణ భాషలో అనేక కవితలు రాసి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న మహానుభావుడన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి టికెట్ కోసం ఉత్తమ్ కుమార్ దరఖాస్తు



**ములుగు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :** ములుగు బిజెపి అసెంబ్లీ టికెట్ కోసం మాజీ మంత్రి జగన్నాయక్ కుమారుడు పోరిక ఉత్తమ్ కుమార్ శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర బిజెపి కార్యాలయంలో తన అనుచరులతో కలిసి దరఖాస్తు చేసుకున్నారు. బిజెపిలో చురుకైన నాయకుడిగా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ బిజెపి బలోపేతానికి కృషి చేశాడు. ఈ నేపథ్యంలో ఆయన ములుగు బిజెపి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు.

## దొరికిన విగ్రహం వద్ద కొనసాగుతున్న పూజలు

**రూ.2 కోట్ల అంచనా వ్యయంతో గుడి నిర్మాణం**

**గూడూరు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**

మండలంలోని అయోధ్యాపురం గ్రామంలోని పురాతన శివాలయ ప్రాంత స్థలాన్ని ఇటీవల శుభ్రం చేస్తున్న క్రమంలో బయటపడిన వేంకటేశ్వరస్వామి విగ్రహానికి గ్రామస్తులు పూజా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. గత నెల 17న పురాతన ఆలయం ఉన్న స్థలం వద్ద శుభ్రం చేసే క్రమంలో జరిపిన తవ్వకాల్లో వేంకటేశ్వరస్వామి విగ్రహం బయట పడగా అదే నెల 20న అదే స్థలంలో ఆ విగ్రహాన్ని తాత్కాలికంగా ప్రతిష్ఠ చేసి ఘనంగా పూజలు, అభిషేకాలు నిర్వహించిన విషయం తెలిసిందే. కాగా విగ్రహం ప్రతిష్టించిన చోట ప్రతి శనివారం గ్రామస్తులంతా వచ్చి పూజలు నిర్వహించాలని ఆరోజు నిర్ణయించిన ప్రకారం అప్పటి నుండి ప్రతి శనివారం ప్రత్యేకంగా నియమించిన పూజారి ఆధ్వర్యంలో వేంకటేశ్వరస్వామికి ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు. విగ్రహం దొరికిన నేపథ్యంలో గ్రామంలో గుడి కూడా నిర్మించాలన్న ఆలోచనను కార్యరూపంలో పెట్టే దిశగా కూడా గ్రామపెద్దలు అడుగులు వేస్తున్నారు. దేవాదాయశాఖ అధికారుల సమక్షంలో గుడి నిర్మాణ స్థలాన్ని పరిశీలించి నిర్మాణ నక్షను కూడా రూపొందించారు. కాగా గ్రామానికి చెందిన అధికారపార్టీ రాష్ట్రనాయకుడు బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామస్తుల అందరి నిర్ణయం మేరకు రూ.2 కోట్ల అంచనా వ్యయంతో గ్రామంలో గుడి నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేసుకున్నట్లు తెలిపారు. ఒకే ప్రాంగణంలో వేంకటేశ్వరస్వామి ఆలయంతో పాటు శివాలయం, గణపతి ఆలయం నిర్మించి నవగ్రహమూర్తుల విగ్రహాల ఏర్పాటు చేసేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. దీనికి సంబంధించి ఎండోమెంట్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగుతున్నదని, నెల రోజుల్లో ఆలయ నిర్మాణ ముహూర్తం ఖరారు చేసుకుంటామని, అప్పటి వరకు ప్రతి శనివారం వేంకటేశ్వరస్వామి విగ్రహం వద్ద పూజలు కొనసాగుతాయని తెలిపారు.



## లారీల అధిక లోడ్‌లతో పాడైపోతున్న రోడ్లు..

**పట్టించుకోని తెలంగాణ ప్రభుత్వం**

**ప్రజాసంఘ నాయకుల డిమాండ్**



**కాటారం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**

లారీల అధిక లోడ్‌లతో జాతీయ రహదారులు పాడైపోతున్నట్లు ప్రజా సంఘాల నాయకులు ఆరోపించారు. ఈమేరకు కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో ప్రజాసంఘాల నాయకులు పీక కిరణ్, అక్కల బాపు మాట్లాడారు. కాళేశ్వరం నుండి హన్మకొండ, కాళేశ్వరం నుండి మంథని వరకు ఇసుక లారీలు అధిక లోడ్‌తో వెళ్లడం మూలంగా రహదారి ఇరువైపులా మధ్యలో రోడ్డు ఎక్కడికక్కడికి పగిలిపోతుందన్నారు. దీంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. బస్సులు కూడా రోడ్డు సరిగ్గా లేకపోవడం వలన బస్సులు దిగబడి పోతున్నాయన్నారు. ఇసుక క్వారీ వారు తమకు ఇష్టం వచ్చినట్లు దందా కొనసాగిస్తూ, రోజురోజుకు వందలాది లారీలు తిరగడం మూలంగా రోడ్డు పనికి రాకుండా పోతుందన్నారు. ఈవిషయంలో పట్టించుకునే నాథుడే లేడన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, నియోజకవర్గ ఎమ్మెల్యే అయినా పట్టించుకొని రోడ్డు మరమ్మతులు చేసే విధంగా చర్యలు చేపట్టకపోవడం దారుణమన్నారు. ఇసుక క్వారీల దందాను అరికట్ట లేకపోవడం మూలంగానే వారు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తు రోడ్లను చెడిపోయేలా చేస్తున్నారన్నారు. తక్షణమే ఇసుక దందాను అరికట్టి రోడ్డు మరమ్మతులను చేపట్టాలని అన్నారు. తక్షణమే ఇసుక అధిక లోడ్‌తో వెళ్లేలా చేస్తున్న సంబంధిత క్వారీల లైసెన్స్‌లను రద్దు చేసి లారీలను అరికట్టాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మంతెన రాజబాబు, జాడీ నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు



**వరంగల్ సెప్టెంబర్ 09 ప్రభాతవార్త:**

దివంగత శ్రీ కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం నేతలు హనుమకొండ లోని కాళోజి సర్కిల్ వద్ద ఉన్న కాళోజి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టీజీవో ఉమ్మడి వరంగల్ జిల్లా కోర్డినేటర్ శ్రీ ఎన్న మనేని జగన్ మోహన్ రావు మాట్లాడుతూ కాళోజీ నారాయణ రావు తెలంగాణ ఉద్యమంతో పాటు ఎన్నో రకాల ఉద్యమాలతో ఉద్యమ నేతగా ఉంటూ కవిగా తెలంగాణ యాసతో పలు పుస్తకాలు రచించిన మహనీయుడు అన్నారు. ఎందరినో ఉద్యమకారులుగా తయారుచేసి, నిజ జీవితాన్ని పుస్తక రూపంలో రచించి ఎన్నో ఉద్యమాలకు ఊపిరి పోసి, తన ప్రతిభను గుర్తించిన భారతదేశం అత్యున్నత పురస్కారమైన పద్మ విభూషణ్ గౌరవాన్ని ఇచ్చి సత్కరించిందని గుర్తుకు చేశారు. మన వరంగల్ కు ఎంతో పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చిన వారికి నివాళులు అర్పించడం నిజంగా అదృష్టం అన్నారు. ఈ కార్యక్రమంలో టీజీవో వరంగల్ జిల్లా అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, కార్యదర్శి డా.ప్రవీణ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి కోల రాజేష్ కుమార్, రఘుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలతో జనరంజక పాలన

**కేసీఆర్ వల్లే ప్రజలకు అభివృద్ధి ఫలాలు**

**పరకాల ప్రాంత అభివృద్ధికి పునరంకితమైతా..**

**ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

పరకాల,ప్రభాతవార్త: రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తూ జనరంజక పాలన అందిస్తున్నారని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తెలిపారు.శనివారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ 16 వ డివిజన్ పరిధిలోని ధర్మారం గ్రామంలో ఆయన పర్యటించారు.పలు కాలనీల్లో కాలినడకన తిరుగుతూ స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు.కాలనీలో పారిశుద్య పనులు పరిశీలించారు.అనంతరం గ్రామంల్లో రూ.3 కోట్ల 83 లక్షలతో నూతనంగా వేసిన సీసీ రోడ్లు ప్రారంభించారు.అలాగే ఇటీవల అకాల వర్షాలకు పంట నష్టపోయిన 590 మంది రైతులకు 50 లక్షల రూపాయల విలువైన నష్టపరిహార చెక్కులు అందజేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ రాష్ట్రం పదిలంగా ఉందని అమలుకు నోచుకోని హామీలు కేసీఆర్ ఇవ్వరని,పేద ప్రజలకు అవసరమైన పనులే చేస్తారని చెప్పారు.వ్యవసాయానికి 3 గంటల కరెంట్ చాలని రైతును మళ్ళీ గోస పెట్టే కార్యక్రమానికి తెర లేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ అభివృద్ధిపై విషం చిమ్మే బీజేపి నాయకులు ముందుగా తాము పాలిస్తున్న రాష్ట్రాల్లో తెలంగాణ పథకాలు ఎందుకు అమలు కావడం లేదో సమాధానం చెప్పాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు.కాంగ్రెస్ బీజేపిల మోసపు మాటలు నమ్మి ప్రజలు ఆగం కావద్దని కోరారు.సీఎం కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష అని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పునరుద్ఘాటించారు.తెలంగాణ సాధించిన నాయకుడు,ప్రజల కష్టాలు తెలిసిన నేత సీఎం కేసీఆర్ కావడం ప్రజల అదృష్టమన్నారు.సీఎం కేసీఆర్ సహకారంతో నియోజక వర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసుకున్నామని,మరొక్క సారి దీవించి అవకాశం కల్పిస్తే మరింత అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు,సొసైటి చైర్మన్‌లు,మార్కెట్ డైరెక్టర్లు,బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లాలో బిసిలకు టికెట్స్ కెటాయించాలి

**ఉమ్మడి జిల్లాల ఇంచార్జ్ బర్కం రాంమోహన్**

**వరంగల్ సెప్టెంబర్ 09 ప్రభాతవార్త:**

వరంగల్ ఉమ్మడి జిల్లాలో అన్ని పార్టీలు బిసిలకు టికెట్స్ ఇప్పించాలని ఉమ్మడి జిల్లాల ఇంచార్జ్ బర్కం రాంమోహన్ అన్నారు. తెలంగాణ బిసి బహుజన సంక్షేమ సమావేశం వరంగల్ జిల్లా అధ్యక్షులు బేతి రాజు పద్మశాలి అధ్యక్షతన శనివారం కాశిబుగ్గలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి జల్లాల ఇంచార్జ్ బర్కం రాంమోహన్ పాల్గొని మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన నాటి నండి నేటి వరకు అన్ని రంగాలలో బిసిలు వెనుకబడి పోయారని బిసి వర్గాల అభివృద్ధి కొరకు ఏ ఒక్క పాలక ప్రభుత్వం కృషి చేయలేదని అన్నారు.



బిసిలు అన్ని రంగాలలో విద్య, ఉద్యోగం, ఉపాధి, ఆర్థిక, రాజకీయ, రంగాలలో అభివృద్ధి చేయాలని చిత్త శద్ధి ఉంటే తెలంగాణ రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలు భారతీయ జనతా పార్టీ, భారత రాష్ట్ర సమితి, కాంగ్రెస్, ఆయా పార్టీలలో ఉన్న బిసి వారికి పటు పార్టీలలో సామాన్య కార్యకర్త నుండి క్రియాశీల కార్యకర్తగా పనిచేస్తూ వివిధ పార్టీలను నమ్ముకొని టికెట్స్ ఆశించిన బిసిలకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. వరంగల్ ఉమ్మడి జిల్లాలో ఉన్న 12 పన్నెండు స్థానాలలో 5 ఎస్సీ ఎస్టీలకు కేటాయించగా మిగిలిన ఏడు స్థానాలలో 5 నండి 6 టికెట్స్ బిసిలకు ఇవ్వాలని అలా ఇచ్చిన రాజకీయ పార్టీలను బిసిలు గెలిపించుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో పైడిపాల వెంకటేశ్వర్లు, దొడినడ పాటి శేఖర్, గోగికార్ క్రాంతి కుమార్, గుంటి మధుసూదన్, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఎమ్మెల్యే పెద్ది



**నల్లబెల్లి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**

ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్ఫూర్తితోనే ఉద్యమం ద్వారా ఆర్టికల్ 3కు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం జరిగిందని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శర్ రెడ్డి పేర్కొన్నారు.మండలంలోని గుండ్లపాడు గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట కోసం భూమి పూజ కార్యక్రమం శనివారం విగ్రహ ఏర్పాటు కమిటీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే పెద్ది భూమి పూజ చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అందరివాడని ప్రపంచంలోనే అతి పెద్దదైన భారత రాజ్యాంగాన్ని లిఖించి ప్రపంచ దిక్సూచిగా నిలిచారని ఆయన కొనియాడారు.రాజకీయాలకు అతీతంగా అనగారిన వర్గాలకు అండగా ఉండాలని సామాజిక న్యాయాన్ని సాధిద్దాం అని ఆయన పేర్కొన్నారు.అంబేద్కర్ ఆలోచన విధానంతోనే కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణలో అనేక సంక్షేమ పథకాలను కార్యక్రమాలను తీసుకురావడం జరిగిందన్నారు.ఆయనే ఆనాటి ఆలోచన విధానంతోనే నేడు తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ను అత్యున్నత స్థాయిలో ఎల్లవేళలా గౌరవిస్తుందని ఆయన గుర్తు చేశారు.ఆ మహానుభావుడు చేసిన ఘనతలను గుర్తు చేసుకుంటూ తెలంగాణ ప్రభుత్వం సచివాలయానికి అంబేద్కర్ సచివాలయం అని నామకరణం చేయడం జరిగిందన్నారు.గొల్లపాడు గ్రామంలో ఈ కార్యక్రమం చేపట్టడం అభినందనీయం అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పాడిన తర్వాతనే గ్రామాలలో అభివృద్ధి జరిగిందని ముఖ్యంగా నల్లబెల్లి మండలం గుండ్లపాడు గ్రామంలో గ్రామస్తుల సహకారంతో ఎప్పుడూ లేనివిధంగా అభివృద్ధి జరగడంతో పాటు గ్రామానికి ఇరువైపులా రహదారులు నిర్మించి రైతులకు అవసరమయ్యే విధంగా గోడౌన్లను నిర్మించామని ఆయన గుర్తు చేశారు.రైతులకు ఎక్కడ రాజకీయాలకు తావు లేకుండా అన్ని రకాల పథకాలను వర్తింప చేస్తున్నామని ఆయన గుర్తు చేశారు.ముందుగా గ్రామంలోని రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ ఉడుగుల ప్రవీణ్ గౌడ్, మాజీ ఎంపీపీ బానోతు వైస్ ఎంపీపీ గందె శ్రీలత శ్రీనివాస్ గుప్తా, సారంగపాణి, ఎంపీటీసీ లక్ష్మీసోమ్య, గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ సంఘాల నాయకులు, క్లస్టర్ ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగాల ఫలితమే భారతదేశం నిర్మాణం

## దేశ రాజధానిలో అమృత స్మృతి వనంకు శ్రీకారం

## మేరీ మట్టి మేరీ దేశ్ లో భాగమే ఇంటింటి మట్టి సేకరణ

## దేశ ఐక్యత చాటడమే దేశ ప్రధాని నరేంద్ర మోదీ ప్రధాన లక్ష్యం

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు



**వరంగల్ సెప్టెంబర్ 09 ప్రభాతవార్త:** భారత దేశాన్ని విచ్ఛిన్నం చేయాలనీ చూస్తున్న దేశ ద్రోహి పార్టీలనుండి కాపాడి దేశ ఐక్యత చాటడమే దేశ ప్రధాని నరేంద్ర మోదీ ప్రధాన లక్ష్యమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్లులు వరంగల్ తూర్పు కంటెస్టేడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు అన్నారు. 75 సంవత్సరాల ఆజాదీకా అమృత్ ఉత్సవాలలో భాగంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలో 36వ డివిజన్ చింతల్ ఆడెపు వెంకటేష్ ఆధ్వర్యంలో భారతదేశ ప్రధాని నరేంద్ర మోడి పిలుపు మేరకు స్థానిక భక్తాంజనేయ దేవస్థానంలో మేరి మట్టి మేరీ దేశ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కుసుమ సతీష్, గంటా రవికుమార్, వన్నాల వెంకటరమణ పాల్గొని ఈ పవిత్ర ఆలయం నుండి వేద బ్రాహ్మణులచే ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి మట్టి సేకరణ నిర్యహించారు. ఈ సందర్భంగా కుసుమ సతీష్ బాబు మాట్లాడుతూ అఖండ భారతదేశం పుణ్యభూమిగా పవిత్రమైన భక్తిగా విరాజిల్లాలని నరేంద్ర మోడి పిలుపు మేరకు ఈ దేశంలోని ఢిల్లీలో 75 మొక్కలతో అమృత వనంలో భాగస్వామ్యం అవుతుందని దీంతో దేశ పర్యావరణ భాగంతో పాటు దేశ భక్తి ఔన్నత్యంలో భాగస్వాములు అవుతమాని తెలియజేశారు. అమరులను స్మరించుకోవడం కోసమే దేశ రాజధాని ఢిల్లీలో అమృత స్మృతి వనాన్ని ఏర్పాటు చేయడం గోప్ప విషయం అన్నారు. దేశాన్ని విచ్ఛిన్నం చేయడానికి, హిందూ సాంప్రదాయాలను అణగదొక్కడానికి ఎన్నో శక్తులు కుట్రలు పన్ను తున్నారని దుష్టశక్తులను ప్రతీ భారతీయుడు అడ్డుకోవాలని అన్నారు. దేశ సంస్కృతిని మెచ్చి ప్రపంచ దేశాలు మన దేశం వైపు చూస్తుంటే ఇక్కడి వారే కుట్రలు చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం గౌరవ అధ్యక్షులు వీర ప్రతాప్, కనకుంట్ల రంజిత్, ఎరుకల రఘునా రెడ్డి, ముంద్రాతి వెంకటేశ్వర్లు, గోవింద్ సింగ్ అల్లి అజయ్, ఎరుకల ప్రసాద్ ఇనుముల అరుణ్, భైరి మురళీకీష్ణ, భైరి నాగరాజు, కంద్రాతి సీను, ఇనుముల రాజు, బంక రాజ్ కుమార్, రాజు, సిద్ధరాజు దుస శ్రీధర్, ముదిగొండ పాపయ్య, జోగు రాజేంద్రప్రసాద్, ఆకారపు శేఖర్, కొండ మహేష్, దేవాలయ అర్చకులు గురుసాయి, డింగరి వెంకట చారి, దేశభుక్తులు, హిందుత్వవాదులు డివిజన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు

## ఉచిత మెగాశిబిరం ఏర్పాటు.. కాళోజీ విగ్రహం ఏర్పాటు చేస్తా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



**ప్రభాతవార్త, సెప్టెంబర్ 09, పోచమ్మ మైదాన్:** ప్రజాకవి, పద్మభూషణ్ కాళోజీ నారాయణరావు 109వ జయంతి వేడుకలు శనివారం వరంగల్‌లో ఘనంగా నిర్వహించారు. ఆల్ బ్రహ్మిన్ ఆఫీషల్స్ అండ్ ప్రొపెషనల్ అసోసియేషన్‌తో పాటు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వరంగల్ వారు సంయుక్తంగా పోచమ్మ మైదాన్‌రత్న హోటల్ ఎదురుగా ఉన్న కెమిస్ట్ భవన్‌లో కాళోజీ జయంతి సందర్భంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. తొలుత ముఖ్యఅతిధి ఎమ్మెల్యే నరేందర్ కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత మెగా వైద్యశిబిరం ఏర్పాటు చేసిన ఆబోపా, ఐఎంఎ వారిని అభినందించారు. తెలంగాణ ఉద్యమంలో కాళోజీ పాత్ర కీలకమైందన్నారు. ఆయన కవితలు, రచనలు, వ్యంగ్యాస్త్రాలతో ఆంధ్రా పాలకులకు చురకలంటించే వారన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం కాళోజిని స్మరించుకునే విధంగా జంక్షన్‌లో విగ్రహం ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ ప్రాంతంలో ఉన్న కవులను, కళాకారులను, నాయకులను గొప్పగా గౌరవించుకుందానమి అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ వెంకటరమణ, స్టేట్ జనరల్ సెక్రటరీ బందెల మోహన్‌రావు, ఐఎంఎ ప్రెసిడెంట్ రాకేష్ వద్దిరాజు, బిఆర్ఎస్ నాయకులు వద్దిరాజు గణేష్, వద్దిరాజు వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ బస్వరాజు కుమార్, పిఏసిఎస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ యెలుంగం లీలావతి సత్యనారాయణ, చిప్ప వెంకటేశ్వర్లు, వైద్యులు సంధ్యారాణి, కీర్తి, సునీతరెడ్డి, డివిజన్ అధ్యక్షులు బొల్లు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు

## ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి సరిత రెడ్డి




**వరంగల్ సెప్టెంబర్ 09 ప్రభాతవార్త:** తెలంగాణ పితామహుడు కాళోజీ నారాయణరావు జన్మదినము పురస్కరించుకొని తెలంగాణ తెలుగు భాషా దినోత్సవ వేడుకలను ది హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీమతి సరిత రెడ్డి విద్యార్థుల చేత తెలుగు భాషకు సంబందించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు రైతు నాటిన, ఫలాలు, మిఠాయిలు, పిండి వంటకాల ప్రదర్శనలు నిర్వహించారు. ఈ ప్రదర్శనలు పిల్లల తల్లిరండ్రులను ప్రేక్షకులను ఎంతగనో ఆకట్టుకున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు విభాగము కు చెందిన ఉపాధ్యాయులు చంద్రమౌళి, మంజుల, భీమ్ రావు, ఉపాధ్యయులు విద్యార్థులు తిదరులు పాల్గొన్నారు.

# వరంగల్ తూర్పు టిక్కెట్ కోసం కాంగ్రెస్, బిజేపీలో పెరుగుతున్న ఆశావాహులు

## పార్టీల్లో పోటాపోటీగా కార్యకర్తల చేరికలు

## అయోమయంలో 3 పార్టీల నాయకులు, కార్యకర్తలు

## నియోజకవర్గంపై పట్టు సాధించాలని ఇతర పార్టీల యత్నం

## అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా దూసుకుపోతున్న ఎమ్మెల్యే నరేందర్



**ప్రభాతవార్త పోచమ్మ మైదాన్ సెప్టెంబర్ 09**

తెలంగాణ రాష్ట్రంలో 119 నియోజకవర్గాలు ఒకఎత్తు అయితే 24 డివిజన్లతో కూడిన వరంగల్ తూర్పు నియోజకవర్గం ఒక ఎత్తు. ఈ నియోజకవర్గం టిక్కెట్ కోసం అధికార పార్టీతో పాటు ఇతర పార్టీలలో ఆశావాహులు పెరుగుతున్నారు. దీంతో తూర్పు నియోజకవర్గంలో రాజకీయాలు వేడెక్కనున్నాయి. ఒకవైపు తూర్పు కమలంలో సీనియర్లతో పాటు కొత్తగా పార్టీలో చేరిన వారితో కలిసి ఎమ్మెల్యే టిక్కెట్‌కై ఎన్నడూ లేని విధంగా అభ్యర్థులు పోటీ పడుతున్నారు. అగ్ర నాయకుల పైరవీలతో టిక్కెట్ విషయంలో ఎవరి ధీమా వారిదే అన్నట్టుగా ఉంది. ముఖ్యంగా పార్టీలలో అభ్యర్థులు పోటీ పడుతండడం సహజంగానే అనిపించినా అసలు టిక్కెట్ ఎవరిని వరిస్తుంది, ఎవరు గెలుస్తారు అనేదే ప్రశ్న... ఇటీవల బిఆర్ఎస్ పార్టీ 115 నియోజకర్గాల అభ్యర్థులను ప్రకటించగా అందులో సిఎం కేసిఆర్ కొంతమంది సిట్టింగ్ ఎమ్మెల్యేలకు మళ్లీ అవకాశం ఇవ్వడంతో అధికార పార్టీలోనే టిక్కెట్ ఆశిస్తున్న ఆశావాహులు కొంతమంది కంగుతిన్న మాట వాస్తవం. ఇదిలా ఉండగా నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ తన పని తాను చేసుకుంటూనే తనదైన శైలిలో బిఆర్ఎస్‌లో భారీగా ఇతర పార్టీల ముఖ్యనాయకులను, కార్యకర్తలను చేర్చుకుంటూ ప్రజలతో మమేకమవుతున్నారు. ఆయనను ఢీకొట్టి నియోజకవర్గంపై పట్టు సాధించాలని ఇతర పార్టీ నేతలు విశ్వప్రయత్నం చేస్తున్నారు. తూర్పులో అధికార పార్టీతో పాటు ఇతర పార్టీ నాయకులు కార్యకర్తల చేరికల్లో గందరగోళం నెలకొంది. వారు ఈ రోజు ఓ పార్టీలో చేరామని, ఆనందించడమే తరువాయి మరుసటి రోజు అసలు ఏ పార్టీలో ఉన్నామని కార్యకర్తలంతా అయోమయంలో పడుతున్నారు. ఇదిలా ఉండగా కాంగ్రెస్, బిజేపి పార్టీలలో ఎమ్మెల్యే టిక్కెట్ ఆశిస్తున్న ఆశావాహులు ఒక్కొక్కరుగా బయటికి వస్తున్నారు. తూర్పు కాంగ్రెస్‌లో మాజీ మంత్రి కొండాసురేఖతో పాటు మరో ఇద్దరు ఆశావాహులు పోటీ పడుతున్నారని స్థానికలు గుసగుసలు వినిపిస్తున్నాయి.

ఇక తూర్పు కమలంలో టిక్కట్ ఆశిస్తున్న నలుగురు ఆశావాహులు పోటీ పడుతున్నారని, వీరు కొంతకాలంగా అధిష్టానంతో సన్నిహితంగా ఉంటూ అగ్రనాయకులతో సంప్రదింపులు చేస్తూనే గత గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 23వ డివిజన్ కార్పొరేటర్‌ను గెలిపించకోవడంలో ముఖ్యపాత్ర పోషించిన బిజేపి రాష్ట్ర యువనాయకులు ఆడెపు శ్రీనివాస్ బిసి బిడ్డగా ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో ఉన్నాడు. తనకు అవకాశం ఇవ్వాలని శనివారం బిజేపి హైదరాబాద్ కార్యాలయంలో పార్టీ ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డితో పాటు రాష్ట్ర నాయకులకు తన ఎమ్మెల్యే దరఖాస్తును అందజేయడం చర్చనీయాంశంగా మారింది. ఇవన్నీ ఒకఎత్తు అయితే తూర్పులో అందరితో పాటు సాన్నిహిత్యం ప్రజలలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న మరో డివిజన్ కార్పొరేటర్ రానున్న ఎన్నికల్లో తూర్పు నియోజకవర్గం నుంచి స్వతంత్ర్య అభ్యర్థిగా బరిలో దిగి ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి పావులు కదుపుతున్నారనే ప్రచారం జరుగుతోంది. ఎన్నికలు సమీపిస్తున్న వేళ తూర్పు నియోజకవర్గంలో రాజకీయ సమీకరణాలు ఎలా మారబోతున్నాయో వేచి చూడాల్సిందే.

# శాశనసభకు అవకాశం కల్పించండి

## అధిష్టానం ఆదేసిస్తే హుస్నాబాద్ నియోజకవర్గంలో పోటీ చెస్తా

## బిజెపి నాయకులు కుసుమ మాచర్ల కుమార్ స్వామి గౌడ్

**భీమదేవరపల్లి సెప్టెంబర్ 09 ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర అధిష్టానం ఆదేసిస్తే హుస్నాబాద్ నియోజకవర్గంలో బిసి నేతగా కమలం పార్టీ నుండి పోటీ చేస్తానని కుసుమ మాచర్ల కుమార్ స్వామి గౌడ్ అన్నారు. బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థులు నుండీ దరఖాస్థులు స్వీకరిస్తున్న క్రమంలో దరఖాస్తూ చేసుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అనునిత్యం నియోజకవర్గంలో బలహీన వర్గాలకు అండగా ఉంటున్నాని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో బలహీన వర్గాల చెందిన నేతగా బిజెపి నుండి ఎమ్మెల్యే కోసం దరఖాస్తు చేసుకోవడం జరిగిందని అన్నారు. బిజెపి పార్టీ నుండి సీనియర్ నేతలు ఎందరు ఉన్న తనకంటూ ఒక ప్రత్యేకత యువతలో నియోజకవర్గంలో ఉందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దేశి ఆనందం, జయంతి, జితేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ పల్లి, మండల అధ్యక్షులు పృథ్వారాజ్ గౌడ్, ఎల్కతుర్తి మండల అధ్యక్షులు చిరంజీవి తదితురులు పాల్గొన్నారు.



జనగామ వార్త

# పాలకుర్తి గడ్డ బీఆర్ఎస్ అడ్డ

-బబ్బూరి ఆధ్వర్యంలో భారీ చేరికలు

- కండువాకప్పి ఆహ్వానించిన మంత్రి దయాకర్‌రావు



దేవరుప్పుల, సెప్టెంబరు 9 (ప్రభాతవార్త) : బీఆర్ఎస్ జిల్లా యువజన నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో దేవరుప్పుల మండలం ధరావత్ తండా ధర్మగడ్డ తండా గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పెద్దఎత్తున శనివారం హైదరాబాద్‌లోని మంత్రిదయాకర్‌రావు నివాసంలో ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా మంత్రి వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలకుర్తిలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చేస్తున్న అభివృద్ధిని చూసి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. అనంతరం మంత్రి దయాకర్‌రావు మాట్లాడుతూ పార్టీబలోపేతానికి కృషి చేస్తున్న యువ నాయకుడు బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్‌ను అభినందించారు. పార్టీలో చేరిన వారిలో ముద శంకర్, భూక్య యాకూబ్, భూక్య మంక్యా భూక్య యాకన్న, భూక్య సోమ్లా, బాలునాయక్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్‌గౌడ్, మాజీ మండలపార్టీ అధ్యక్షుడు బస్వ మల్లేశం, మండల సమన్వయకర్త పల్ల సుందర్‌రాంరెడ్డినడ, పీఏసీఎస్ డైరెక్టర్ కొత్త జలంధర్‌రెడ్డి, సర్పంచ్ బానోతు గేమా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అనాథలకు సురేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ

జనగామ టౌన్, సెప్టెంబరు 9 (ప్రభాతవార్త) :



రాష్ట్ర రైతుబంధు సమితి అధ్యక్షులు ఎమ్మెల్సీ డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు జనగామ పట్టణ అధ్యక్షులు తాళ్ల సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం రాజేశ్వరి సేవా సదన్ అనాథ వృద్ధాశ్రమంలో అనాథలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య హాజరై వృద్ధులకు పండ్లు అందచేశారు. యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఎస్ఐ శ్రావణ్‌కుమార్

స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 9 (ప్రభాతవార్త) :



మండలంలోని ఇప్పగూడెం గ్రామ బస్టాండ్ వద్ద మతిస్థిమితం కోల్పోయి గత కొన్ని రోజులుగా ఉంటున్న యువతిని అన్నం సేవా ఫౌండేషన్ వారికి అప్పగించి ఎస్ఐ శ్రావణ్‌కుమార్ తన మానవత్వాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళ్లితే గతంలో స్టేషన్‌ఘన్‌పూర్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐగా శ్రావణ్‌కుమార్ విధులు నిర్వహిస్తున్న క్రమంలో విధినిర్వహణలో భాగంగా ఇప్పగూడెం గ్రామానికి వెళ్లినప్పుడల్లా ఆ యువతి ఎస్ఐ వద్దకు వచ్చి అన్నం అడిగేదని అప్పుడు తాను అన్నం పెట్టేవాడినని ఎస్ఐ తెలిపారు. తాను బదిలీపై వెళ్లి ప్రస్తుతం కొడకండ్ల మండలకేంద్రంలో పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్నానని, మతిస్థిమితం లేని ఆ యువతి పరిస్థితి చూసి చలించిపోయి తాను శనివారం ఆ యువతిని అన్నంసేవా ఫౌండేషన్ వారికి అప్పగించడం జరిగిందని తెలిపారు. ఆ యువతిని అన్నం సేవా ఫౌండేషన్‌కు అప్పగించి మానవత్వం చాటుకున్న ఎస్ఐపట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలియచేశారు.

## ఉచిత కంటి పరీక్షల శిబిరం విజయవంతం

కొడకండ్ల, సెప్టెంబరు 9 (ప్రభాతవార్త) :



మండలకేంద్రంలో శనివారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షల శిబిరం విజయవంతమైందని 200మందికి కంటి పరీక్షలు నిర్వహించగా అందులో 66మందికి ఆపరేషన్ అవసరంగా గుర్తించి లయన్స్‌క్లబ్ అధ్యక్షులు లయన్ పేరం రాము ఆధ్వర్యంలో లయన్ మెంబర్స్ అందరు కలిసి సమావేశం అయ్యి 66మందికి కంటి ఆపరేషన్ ఉచితంగా చేయాలని నిర్ణయించుకున్న ప్రకారం శనివారం మొదటి విడతగా 22మందిని గ్రామపంచాయతీ దగ్గర నుంచి బస్సులో కాజీపేట సుష్మిత కంటి ఆస్పత్రికి తీసుకెళ్లారన్నారు. ప్రధాన కార్యదర్శి దోర్నం ప్రభాకర్ మాట్లాడుతూ మొదటి విడత 22మంది ఆపరేషన్ చేయుటకు ఆర్థికసాయం అందించిన లయన్ మెంబర్స్ అందరికి కృతజ్ఞతలు తెలియచేశారు. క్లబ్ ట్రెజరర్ గాజుల రాములు, క్లబ్ సభ్యులు దామెర రమేష్, ప్రసన్నకుమార్, మోడెపల్లి సోమన్న, నేతి కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## బ్యాటరీ సైకిల్‌తో ఆరోగ్యం

స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 9 (ప్రభాతవార్త) :



మండలంలోని చాగల్లు గ్రామశివారున కోరెం మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ కార్తికేయ ఈవీ మోటార్స్ షాప్‌ను కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, సర్పంచ్‌ల మండల ఫోరం అధ్యక్షులు పోగుల సారంగపాణి శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాటరీ సైకిళ్ల ద్వారా వాతావరణ కాలుష్యం ఉండదని, నిత్యం తీరిక లేకుండా గడిపే మన జీవితంలో ఇరవై నిముషాలు సైకిల్ తొక్కడం వల్ల గుండెపోటు రాకుండా ఆరోగ్యం బాగుంటుందని తెలిపారు. ఈ బ్యాటరీ సైకిల్‌కు పెట్రోలు ఖర్చు లేకుండా రెండుగంటలు చార్జింగ్ పెట్టి దాదాపు పదిహేను కిలోమీటర్లు ప్రయాణం చేయవచ్చని వివరించారు. కేవలం 25వేల ఖరీదు కలిగిన ఈ బ్యాటరీ సైకిల్‌ను సామాన్య ప్రజలకు అందుబాటులోకి తీసుకవచ్చిన డైరెక్టర్ మహేందర్‌రెడ్డిని అభినందించారు. కోరెం సత్యనారాయణరెడ్డి, సంజయ్‌కుమార్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఇనుగాల నర్సింహారెడ్డి, సున్నం యాదగిరి, పోగుల సుధాకర్, మాజీ ఎంపీటీసీ బాస్కుల సామెల్, ధర్మారెడ్డి, పొన్న రాజేష్, అంజి పాల్గొన్నారు.

## సమాజ హితులు పాత్రికేయులు

జనగామ కల్చరల్, సెప్టెంబరు 9 (ప్రభాతవార్త) :

సమాజంలో అన్నివర్గాల హితం కోరేవారు పాత్రికేయులని, వారిని గౌరవించడం అభినందనీయం అని జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున అన్నారు. వాసవి వనితా గ్రేటర్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం బాణాపురం ఆంజనేయస్వామి దేవాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సన్మానోత్సవంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. క్లబ్ అధ్యక్షురాలు డా.మాధం శెట్టి వరూధిని అధ్యక్షతన జరిగిన సమావేశంలో జనగామ పట్టణానికి చెందిన 25మంది పాత్రికేయులను సన్మానించారు. వాసవి వనితా గ్రేటర్ క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాల గురించి కార్యక్రమ వ్యాఖ్యాత, విస్తరణ అధికారి డా.గంగిశెట్టి ప్రమోద్‌కుమార్ వివరించారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి గంగిశెట్టి అనుజ, పురప్రముఖులు పోకల లింగయ్య, పజ్జూరి గోపయ్య, జయహరి, మర్యాల అశోక్, నాగబండి రవీందర్, బెజుగం భిక్షపతి, పడకంటి రవీందర్, సంతోష్ పాల్గొన్నారు.



## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం

జఫర్‌గడ్, సెప్టెంబరు 9 (ప్రభాతవార్త) :



మండలకేంద్రంలోని లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని వస్తున్న భక్తులకు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా భోజనాల నిర్వహణ కమిటీ అధ్యక్షులు చిట్టిమళ్ల కృష్ణమూర్తి మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుంచి దేవున్ని దర్శించుకునేందుకు వస్తున్న భక్తుల సౌకర్యార్థం జఫర్‌గడ్ ఆర్యవైశ్య సంఘం ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందన్నారు. శ్రావణమాసంలో వచ్చే శనివారం రోజున గుట్టమీదకు ఎంతమంది వచ్చినా వారందరికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతీ సంవత్సరం శ్రావణమాసంలో ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, మండలానికి చెందిన చిదురాల జగదీశ్వర్, బోనగిరి రంగయ్య, లక్ష్మీనారాయణ, గజ్జిసోమయ్య శనివారం అన్నదాన కార్యక్రమానికి హాజరై విరాళాలు అందించారని తెలిపారు. కార్యక్రమంలో వైశ్యసంఘం నాయకులు బోనగిరి నాగరాజు, రేవూరి రమేష్, దొడ్డ రమేష్, పాలకుర్తి రాజన్న, దాంశెట్టి రామయ్య, బోనగిరి శ్రవణ్‌కుమార్, బెలిదె హరిశంకర్,గందె సీతారాములు, చిన్న సోమేశ్వర్, వేణుగోపాల్, సీతారామయ్య, మహిళలు కమల,శ్రావ్య అనిత పాల్గొన్నారు.

## అంబులెన్స్‌లోనే ప్రసవం.. తల్లి బిడ్డ క్షేమం

దేవరుప్పుల, సెప్టెంబరు 9 (ప్రభాతవార్త) :



గర్భిణీ స్త్రీ 108అంబులెన్స్‌లో ప్రసవించిన సంఘటన మండలంలోని మాదాపురం గ్రామపంచాయతీ పరిధి లో చోటుచేసుకుంది. మాదాపురం గ్రామానికిచెందిన యూన్సీకి పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108కు సమాచారం అందించగా అంబులెన్స్ సిబ్బంది ఆమెను జనగామ మాతా శిశు ఆరోగ్యకేంద్రానికి తరలిస్తుండగా మార్గమధ్యలో పురిటినొప్పులు ఎక్కువ కావడంతో అంబులెన్స్ సిబ్బంది సహాయంతో అంబులెన్స్‌లో పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. తల్లిబిడ్డ క్షేమంగా ఉన్నారని ఈఎంటి బిల్లా బాలరాజు, పైలెట్ శ్రీనివాస్ తెలిపారు. అనంతరం తల్లిబిడ్డను జనగామ మాతా శిశు ఆరోగ్య కేంద్రానికి తరలించారు. కుటుంబ సభ్యులు స్థానికులు 108సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా శ్రీబుగులు వేంకటేశ్వర స్వామి కళ్యాణం

చిల్పూర్, సెప్టెంబరు 9 (ప్రభాతవార్త) : చిల్పూర్ మండలం శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో శ్రావణం ఆఖరి శనివారం సందర్భంగా బుగులు వేంకటేశ్వరస్వామి వారి కళ్యాణంలో 30మంది జంటలు పాల్గొనగా, ఈసందర్భంగా వేదమంత్రోచ్చరణలతో అంగరంగ వైభవంగా స్వామివారి కళ్యాణంను అర్చకులు నిర్వహించారు. స్వామివారి కళ్యాణం తిలకించేందుకు వివిధ గ్రామాలు, పట్టణాల నుంచి అధికసంఖ్యలో భక్తులు హాజరై కన్నుల పండువగా తిలకించారు. కళ్యాణం అనంతరం చిన్నపెండ్యాలకుచెందిన దాతలు తంగెళ్లపల్లి లక్ష్మీ-రామస్వామి, హైదరాబాద్‌లోని బాచుపల్లికి చెందిన మంద నవ్య-నవీన్‌రెడ్డి అన్నప్రసాద



వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో బి.లక్ష్మీ ప్రసన్న, అభివృద్ధికమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, కిరణ్మయిదంపతులు, ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు బి.రవీందర్‌శర్మ, సామిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పాలకుర్తి వార్త

## ఘనంగా కాళోజి జయంతి వేడుకలు

స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 9 (ప్రభాతవార్త) :




డివిజన్‌కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో మహాకవి కాళోజి నారాయణరావుజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కాళహస్తి కాళోజి చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ద్దేవించి మాట్లాడుతూ ఆయన తన గురించి తన కవిత తత్వం గురించి రచించిన నా గొడవ అనే కవితలో స్పష్టంగా వివరించి చెప్పారని తెలిపారు. అటువంటి మహనీయుని సాహిత్యం విద్యార్థులు తప్పక అధ్యయనం చేయాలని ప్రిన్సిపాల్ తెలియచేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సమ్మయ్య, బోధన సిబ్బంది ప్రియదర్శిని, నవత, ఉమారాణి, డాక్టర్ పవన్‌కుమార్, శ్రీకాంత్, శ్రీనివాస్, తిరుపతి విద్యార్థులు పాల్గొన్నారు.



– పాలకుర్తిలో..: ప్రజాకవి కాళోజీ నారాయణరావుజయంతి వేడుకలు శనివారం మండలకేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు. కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ఇన్‌చార్జి కమ్మగాని శ్రావణ్‌కుమార్, కత్తుల సోమన్న, చిట్యాల యాకేష్, జీవంజి వినయ్, నరేష్, నితిష్, ఉపేందర్, ఆంజనేయులు, అనిల్ పాల్గొన్నారు.

## ఐలమ్మ వర్ధంతి సభను జయప్రదం చేయండి

పాలకుర్తి, సెప్టెంబరు 9 (ప్రభాతవార్త) : నేడు(ఆదివారం) మండలకేంరదంలో జరిగే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ వర్ధంతి సభను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మండలకేంద్రంలోని చాకలి ఐలమ్మ స్మారక భవనంలో సీపీఎం ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ నాడు దొరలు భూస్వాములకు వ్యతిరేకంగా సాగిన వీర తెలంగాణ విప్లవ రైతాంగ సాయుధ పోరాటానికి కేంద్రంగా పాలకుర్తి నిలిచిందన్నారు. చిట్యాల ఐలమ్మ పోరాటం చాలా గొప్పదని నేటి యువత ఐలమ్మ చరిత్రను తెలుసుకుని ఆమె ఆశయాల కోసం ముందుకు సాగాలని కోరారు. సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో జరిగే ఐలమ్మ వర్ధంతి సభకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హాజరవుతారని ఆయన తెలిపారు. సీపీఎం నాయకులు సింగారపు రమేష్, చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, లక్ష్మణ్, నరేష్, అశోక్ పాల్గొన్నారు.



## పేదింటి ఆడబిడ్డలకు అండగా బబ్బూరి

లింగాలఘణపురం, సెప్టెంబరు 9 (ప్రభాతవార్త) :



పేదింటి ఆడబిడ్డల వివాహాలకు అన్నగా చేయూతను అందిస్తున్న పెద్దమదూరు గ్రామానికి చెందిన సామాజిక యువనాయకుడు, ప్రముఖ వ్యాపారవేత్త, బీఆర్ఎస్ పార్టీ జిల్లా యువజన నాయకుడు బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్ తన దాతృత్వాన్ని మరోమారు చాటుకున్నారు. లింగాలఘణపురం మండలం నేలపోగుల గ్రామానికిచెందిన నిరుపేద కుటుంబం గుగ్గిళ్ల శోభ-శ్రీను దంపతుల కుమార్తెశ్రీలత వివాహానికి శనివారం మంత్రి దయాకర్‌రావు ఆదేశానుసారం గ్రామ ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా శ్రీకాంత్‌గౌడ్ పుస్తె, మట్టెలు వధువు తల్లిదండ్రులకు అందించారు. ఈసందర్భంగా తమ కుమార్తె వివాహానికి అండగా ఉండి పుస్తె, మట్టెలు అందచేసినందుకు శ్రీకాంత్‌గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ రైతు కోఆర్డినేటర్ ఆకవరం పెద్దారెడ్డి, మండలపార్టీ ఉపాధ్యక్షుడు నల్ల ఉమేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు బండారి రాములు, ఉపసర్పంచ్ మానుపాటి వెంకటేశ్, కారుపోతుల శ్రీనివాస్, యువసేన సభ్యులు చంద్రగిరి సంపత్, నరేందర్ పాల్గొన్నారు.

## శ్రీమార్ట్ మార్కెట్ ప్రారంభించిన ఎస్ఐ నరేష్

తరిగొప్పుల, సెప్టెంబరు 9 (ప్రభాతవార్త) :



మండలకేంద్రంలోని బస్టాండ్ సమీపంలో శ్రీ మార్ట్ వ్యాపార దుకాణాన్ని ఎస్ఐ నరేష్ చేతుల మీదుగా ప్రారంభించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్ఐ మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలు పాటించాలని, అందరికి అన్ని వస్తువులు అందుబాటులో ఉండేవిధంగా సదుపాయాలను కల్పించిన దుకాణ యజమానులు నాగబండి హరీష్, రాజులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ అర్జుల మధుసూదన్‌రెడ్డి, ఉపసర్పంచ్ అంకం శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పింగిలి జగన్మోహన్‌రెడ్డి, చెన్నూరి సంజీవులు, అంకం రాజారామ్, వంగ రామరాజు, కొండం తిరుమల్‌రెడ్డి, కౌడ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## పేదింటి వివాహానికి పుస్తె,మట్టెలు అందజేత

బచ్చన్నపేట, సెప్టెంబరు 9 (ప్రభాతవార్త) : మండలంలోని పడమటికేశ్వాపూర్ గ్రామంలో సుండు లక్ష్మీ కనకయ్య కుమార్తె నైలుషా వివాహం గ్రామంలో శనివారంజరిగింది. వివాహానికి హాజరైన రైతుబంధు సమితి మండల అధ్యక్షులు చల్లా శ్రీనివాస్‌రెడ్డి బంగారు పుస్తె, మట్టెలు బహుకరించారు. ఈసందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ నిరుపేద కుటుంబం అయినందున తనవంతుగా ఈ సాయం చేశానన్నారు. కార్యక్రమంలో రాజపేట గోపాల్, ప్రశాంత్, శివ, రాజేశ్, బస్వరాజు, కరుణాకర్, కనకయ్య పాల్గొన్నారు.

## పల్లా రాజేశ్వర్‌రెడ్డిని కలిసిన బీఆర్ఎస్ నాయకులు

బచ్చన్నపేట, సెప్టెంబరు 9 (ప్రభాతవార్త) :



ఎమ్మెల్సీ పల్లారాజేశ్వర్‌రెడ్డిని హైదరాబాద్‌లో శనివారం బచ్చన్నపేట మండల బీఆర్ఎస్ నాయకులు కలిశారు. మండలపార్టీ అధ్యక్షులు చంద్రారెడ్డి ఆధ్వర్యంలో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు ఇరి రమణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పూర్ణచందర్, మాజీ జడ్పీటీసీ సభ్యులు స్వప్న సాగర్, బచ్చన్నపేట సర్పంచ్ వద్దేపల్లి మల్లారెడ్డి, ఎంపీటీసీలు వేణుగోపాల్, సర్పంచ్‌లు నరేడ్ల బాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్‌రెడ్డి, మండల నాయకులు ఇమ్మడి జితేందర్‌రెడ్డి, జావిద్, వద్దేపల్లి ఉపేందర్‌రెడ్డి, షబ్బీర్,సందీప్, నరేందర్, హరిప్రసాద్, బాలచందర్, లక్ష్మణ్‌గౌడ్, రాములు, శేఖర్‌రెడ్డి, శ్రీనివాస్, పాల్గొన్నారు.

## ఝాన్సీరెడ్డి పై విమర్శలు చేయడం తగదు

తొర్రూరు,సెప్టెంబర్ 09,ప్రభాతవార్త



వల్మిడి గ్రామంలో సీతారాముల ఆలయంలో ఆగమశాస్త్ర నిబంధనలకు విరుద్ధంగా విగ్రహాల ప్రతిష్టాపన చేసారని మాజీ పీఏసీఎస్ చైర్మన్ కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు.శనివారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ వల్మిడిలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని మంత్రి ఎర్రబెల్లి రాజకీయ కార్యక్రమంగా మార్చి ఆలయాలను అపవిత్రం చేస్తున్నాడని విమర్శించారు.భద్రాచల రామాలయంలో రామునికి ఎడమ వైపున సీతమ్మ విగ్రహం ఉంటుందని కాని వల్మిడి రామాలయంలో సీతమ్మ విగ్రహాన్ని కుడి వైపునకు పెట్టి ఆగమశాస్త్ర నిబంధనలను మంట గలపడమే కాక అదే సరైన పద్ధతని సమర్ధించుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు.విగ్రహ ప్రతిష్టాపన రోజే గ్రామంలో ఒకరు చనిపోయారని,ఊర్లో శవం ఉండగా విగ్రహ ప్రతిష్టాపన ఎలా చేస్తారని ప్రశ్నించారు.ఇలా చేయడం వల్మిడి గ్రామానికి పాలకుర్తి ప్రజలకు అరిష్టమేనని అన్నారు.మా నాయకురాలికి తెలుగు రాదనడం హాస్యాస్పదమన్నారు.మీ నాయకుడు ఎర్రబెల్లికి ఇంగ్లీష్ వచ్చా అని ప్రశ్నించారు.70 ఎకరాల భూమిని ప్రజాసేవకు ఝాన్సీ రెడ్డి కేటాయిస్తుందని అదే విధంగా పాలకుర్తి దేవాలయంలో 30 గదుల నిర్మాణం కూడ చేపడుతుందని తెలిపారు.మంత్రిగా ఉండి ఎర్రబెల్లి ఒక్క ఎకరమైన ప్రజాసేవకు కేటాయించాడని విమర్శించారు.మచ్చలేని మా నాయకురాలు విమర్శిస్తే ఊరుకునేది లేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్యానాయక్,మాజీ ఎఎంసీ చైర్మన్ హనుమాండ్ల నరేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమరాజశేఖర్,బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పింగలి ఉష,మహిళా మండల అధ్యక్షురాలు ప్రశాంతి,నాయకులు చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్,కాందాడి అచ్చిరెడ్డి,ఎస్సీ సెల్ అధ్యక్షులు సుంచు సంతోష్,కాందాడి అశోక్ రెడ్డి,మేకల కుమార్,వెంకన్న,బిక్షంగౌడ్,మనోహార్,దికొండ మధు, రాజు, శీలం హరిత,కుమారస్వామి,బిజ్జాల ప్రసాద్, శ్రీనివాస్, వరప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు



# తెలంగాణ ఉద్యమ అక్షర దీపిక కాళోజీ

### ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు

*భూపాలపల్లి, సెప్టెంబర్09, ప్రభాతవార్త*

నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా కలాన్ని గళంగా విప్పి పోరాడిన వ్యక్తి కాళోజి నారాయణరావు అని జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ అన్నారు. తెలంగాణ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. 1914 సెప్టెంబర్ 9న జన్మించిన విశ్వ కవి కాళోజి నారాయణరావు జన్మదినంను పురస్కరించుకొని తెలంగాణ భాషా దినోత్సవం నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. తెలంగాణలో జరిగిన అనేక ఉద్యమాలకు స్ఫూర్తిదాత, అక్షర దీపిక కాళోజిని స్ఫూర్తిగా తీసుకొని తెలంగాణ ఉద్యమంను ముందుకు తీసుకెళ్లి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంను సాధించిన




వ్యక్తి సీఎం కేసిఆర్ అన్నారు. తెలంగాణ ఏర్పడిన అనంతరం ఆయన జన్మదినంను తెలంగాణ భాషా దినోత్సవంగా సీఎం కేసిఆర్ ప్రకటించారని అన్నారు. అదే విధంగా తెలంగాణలో కాలోజి హెల్త్ యూనివర్సిటి, తెలంగాణలో అతి పెద్ద కళా క్షేత్రంకు కాళోజి నామకరణం చేయటం జరిగిందని వివరించారు. విశ్వ కవి కాళోజిని స్ఫూర్తిగా తీసుకొని సీఎం కేసిఆర్ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి మండలంలో రెండు గ్రామాల్లో రీడింగ్ రూంలను ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి, కలెక్టర్ భవేశ్‌మిశ్రాల సహకారంతో జిల్లాలోని 11 మండలాల్లో ప్రతి మండలంలో రెండు గ్రామాల్లో రీడింగ్ రూంలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. జిల్లాలో ఇప్పటికే కోటి రూపాయల వ్యయంతో జిల్లా గ్రంధాలయంను నిర్మించటం జరుగుతుందని, సింగరేణి సహకారంతో నిర్మించిన తాత్కాలిక భవనంలో జిల్లా గ్రంధాలయంను త్వరలో ప్రారంభిస్తామని వివరించారు. తెలంగాణ భాషా దినోత్సవంను పురస్కరించుకొని జిల్లా నుండి వచ్చిన కవులు, కళాకారులను శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సరస్వతి సమితి అద్యక్షుడు గడ్డం లక్ష్మయ్య, ఏఎంఒ లక్ష్మన్, రాజమల్లయ్య, భద్రయ్య, మహేష్, కే సంజీవరావు, రాజసమ్మయ్య, దుప్పటి మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## బాస్కెట్‌బాల్ విజేత కేటికే 5 గ్రూప్

*కోల్‌బెల్ట్, సెప్టెంబర్09,ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో నిర్వహించిన బాస్కెట్‌బాల్ విజేతగా కేటికే 5వ గ్రూప్ నిలిచింది. పట్టణంలోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో శనివారం జరిగిన బాస్కెట్‌బాల్ ఏరియా స్థాయి పోటీలను యాక్టింగ్ జీఎం బండి వెంకటయ్య ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ క్రీడల వలన శారీరక ఆరోగ్యంతో పాటు మానసికంగా దృడంగా తయారయ్యే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రతి క్రీడాకారుడు మంచి ఆటను ప్రదర్శించి కంపనీ లెవల్, కోలిండియా పోటీలలో పతకాలను సాధించాలన్నారు. అనంతరం జరిగిన పోటీలలో విజేతగా కేటికే 5వ గ్రూప్, రన్నర్‌గా కేటికే 1వ గ్రూప్ నిలిచింది. ఈ కార్యక్రమంలో ఏజిఎం జోతి, డిజిఎం రవికుమార్, డిజిఎం పర్సనల్ అజ్మీర తుకారాం, క్రీడల గౌరవ కార్యదర్శి జి రాజు, సీనియర్ సెక్యూరిటి ఆఫీసర్ రవికుమార్, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ పర్స శ్రీనివాస్, కో ఆర్డినేటర్ శ్రీనివాసరెడ్డి, కెప్టెన్ సిహెచ్ ప్రసాద్ పాల్గొన్నారు.

## అగ్రీసెట్‌లో కాశీంపల్లి విద్యార్థికి స్టేట్ 5వ ర్యాంకు

*భూపాలపల్లిరూరల్, సెప్టెంబర్09, ప్రభాతవార్త*



అగ్రీసెట్‌లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాశీంపల్లి గ్రామానికి చెందిన బడితెల సూర్యప్రకాష్ ఇటీవల విడుదల అయిన ఫలితాల్లో రాష్ట్ర వ్యాప్తంగా 940 మంది మెరిట్‌లో సెలక్ట్ అయ్యారు. బడితెల సూర్యప్రకాష్ రాష్ట్రంలో 5వ ర్యాంకు దక్కింది. భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని కాశీంపల్లి గ్రామానికి చెందిన బడితెల వెంకటస్వామి, రమాదేవి కుమారుడు సూర్యప్రకాష్‌కు రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించటం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నేడు పీఏసీఎస్ నూతన భవన ప్రారంభం

*భూపాలపల్లిరూరల్, సెప్టెంబర్09, ప్రభాతవార్త*

జంగేడు ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘం నూతన భవనంను ఆదివారం ప్రారంభోత్సవం చేయనున్నట్లు పీఏసిఎస్ చైర్మన్ మేకల సంపత్‌కుమార్, బిఆర్ఎస్ పట్టణ అద్యక్షుడు కటకం జనార్ధన్ తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమంకు ముఖ్య అతిధిగా భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి హాజరు కానున్నారని, బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.

## వివిధ సంఘాల నుండి సీఐటియులో చేరిక

*కోల్‌బెల్ట్, సెప్టెంబర్09, ప్రభాతవార్త*



వివిధ విద్యుత్ కార్మిక సంఘాలకు చెందిన 35 మంది విద్యుత్ తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అద్యక్షుడు నలవాల స్వామి సమక్షంలో సీఐటియులో చేరారు. జిల్లా కేంద్రంలోని సీఐటియు కార్యాలయంలో జనరల్ బాడీ సమావేశం మోతుకూరి కోటి అద్యక్షతన నిర్వహించగా నలవాల స్వామి సమక్షంలో చేరారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు, నాయకులు కొసరి భాస్కర్, బత్తుల రాజేందర్, అడ్డూరి రాజేందర్, అంకుశావలి, విజేందర్, సమ్మయ్య, రవి, హరిచందర్ పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడుగా ప్రవీణ్

*భూపాలపల్లి, సెప్టెంబర్09, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అద్యక్షులుగా తిక్క ప్రవీణ్ నియమించినట్లు రాష్ట్ర ఉపాద్యక్షులు మంతెన సమ్మయ్య తెలిపారు. ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ జర్నలిజంలో 11 ఏళ్ల పాటు సేవలందిస్తూ అసోసియేషన్ బలోపేతంకు విశేష కృషి చేసినందున ఈ నియామం చేసినట్లు వెల్లడించారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అద్యక్షులు మారపల్లి మల్లేష్, కార్యదర్శి బందెల రాజశేఖర్, నాయకులు ఎర్రం సతీష్‌కుమార్, చెరుకు సుధాకర్, మోకిడి చిరంజీవి, కడపాక రవి, రడపాక రమేష్, ఆకుదారి సత్యనారాయణ, మధు తదితరులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తిక్క ప్రవీణ్ తెలిపారు.

## ఘనంగా కాళోజి జయంతి వేడుక

*మహాబూబాబాద్,సెప్టెంబర్ 9, ప్రభాతవార్త*



ప్రజల గోడును తన గోడుగా భావించిన మహానీయుడు కాళోజీ అని జిల్లా ఎస్పీ చంద్రమోహన్ అన్నారు. శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కాళోజి జయంతి వేడుకలో పాల్గొని కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.....తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కవులలో కాళోజి ప్రముఖులన్నారు. కళోజి కవితలతో తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రత్యక్షంగా,పరోక్షంగా ఎంతో కృషిచేశారన్నారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో,తెలంగాణ ఉద్యమంలో తన జీవితం మొత్తం కవితలకే అంకితం చేసిన మహనీయుడు కాళోజి అని కొనియాడారు.అందుకే మహానీయుడు కాళోజి పుట్టిన రోజును పురష్కరించుకుని తెలంగాణ ప్రభుత్వం తెలుగుబాష దినోత్సవంగా జరుపుకుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్బి ఎస్ఐ రమాకాంత్,డిసిఅర్‌బి సిఐ శ్రీనివాస్,అర్ఐలు బాస్కర్, అనీల్,సొంమల్లు,అర్ఎస్ఐలు జిల్లా పోలీస్ కార్యాలయం అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్తగూడలో మావో వర్ధంతి

*కొత్తగూడ సెప్టెంబర్ 9 ప్రభాతవార్త*



ప్రపంచ పీడిత ప్రజల పోరాటాల రూపకర్త మావో 47 వ వర్ధంతిని శనివారం మండల కేంద్రంలో సిపిఐఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈమేరకు బియ్యాల జనార్ధన్‌రావు విగ్రహం వద్ద మావో చిత్రపటానికి ఆ పార్టీ జిల్లా మండల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా కార్యదర్శి పాయం చంద్రన్న మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడి దారి వ్యవస్థ సామ్రాజ్యవాద దశకు చేరిన కారణాలు వెనుకబడిన దేశ ప్రజలు తమపై దోపిడి అణిచివేతలను ఎదుర్కోనటానికి చెప్పిన సిద్ధాంతం గొప్ప ప్రేరణగా నిలిచిందని అన్నారు. దేశంలో భూమికోసం, భుక్తి కోసం, దేశ విముక్తికోసం సాగిన అనేక పోరాటాలలో మావో చేసిన రచనలు దోహదపడ్డాయని ఆయన తెలిపారు. మనదేశంలో పెరిగిపోతున్న నిరుద్యోగం,ఆకలి చావులు వలసలు పేదరికం కుల ఘర్షణలు హిందుత్వ దాడులు వీటన్నింటికీ మార్క్సిజమే సరైన సమాధానం చెప్తుందని అన్నారు. కేంద్రంలో మోదీ సర్కార్ ప్రభుత్వ రంగ సంస్థలని ప్రైవేటీకరణ చేస్తూ నిరుద్యోగాన్ని, పేదరికం పెంచుతున్నదని విమర్శించారు. మణిపూర్, హర్యానా, గుజరాత్ లలో అల్లర్లను సృష్టించిన బిజేపి,ఆర్ఎస్ఎస్ దేశ సమగ్రతకు లౌకిక భావాలకు ప్రధాన శత్రువుగా మారిందన్నారు. రాష్ట్రంలో కేసిఆర్ సర్కార్ అనుసరిస్తున్న నియంతృత్వ విధానాలతో ప్రజా సమస్యలు గాలికిపోయి.అధికారమే లక్ష్యంగా కుట్రలు కుయుక్తులు చేస్తున్నారని విమర్శించారు. దీనికి పెద్ద ఎత్తున పోరాటాల్లోకి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడ మండల కార్యదర్శి పూనెం ప్రభాకర్,మండల నాయకులు కంగాల పాపయ్య, ముద్దిరిబోయిన కొమ్మాలు,మిశాల పాపయ్య,జోగ రాములు,మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ నేత అరెస్టు పట్ల నేతల నిరసన

*ఏటూరునాగారంరూరల్ ప్రభాతవార్త:*

టిడిపినేత నారా చంద్రబాబునాయుడు అరెస్టు అమానుషమని తెలుగుదేశం రాష్ట్ర రైతు సంఘం కమిటీ ఉపాధ్యక్షుడు గన్నపునేని శ్రీనివాసరావు ధ్వజమెత్తారు. అర్ధరాత్రి పోలీసులు హంగామ సృష్టించడం అర్థం లేదని ఇది మానవ హక్కులకు భంగం కలిగించటనని ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం టిడిపి ఏటూరునాగారం మండల కమిటీ అధ్యక్షుడు ఎర్రమనేని రమణ విలేకరుల సమావేశంలో ఎప్పుడో దాఖలైన ఎఫ్ఐఆర్‌ను పట్టుకొని ఆధారంగా చేసుకొని అరెస్టు చేయడం అన్యాయం అన్నారు. అయనా ఎఫ్ఐఆర్లో చంద్రబాబు పేరే లేనప్పుడు అరెస్టు చేయడం వెనక ఎంతో కుట్ర దాగుందని తెలిపారు. వెంటనే చంద్రబాబును బేషరత్తుగా విడుదల చేయాలని డిమండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ నాయకుడు మండల ప్రధాన కార్యదర్శి మామిడి లాలయ్య, తెలుగు యువత కార్యదర్శ రామ్మూర్తి, మనోజ్, ప్రచార కార్యదర్శి అజీజ్, గౌరవ సభ్యులు ఏరువోలు వెంకటేశ్వరరావు, కంకణాల రామ్మూర్తి, గంజి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# మెగాలోక్‌అదాలత్ విజయవంతం

## -2636కేసులు పరిష్కారం-రూ.4,25,425లు జరిమానాలు విధింపు

మధిర,సెప్టెంబర్9(ప్రభాతవార్త)

దేశవ్యాప్తంగా శనివారం ముగిసిన మెగాలోక్‌అదాలత్ కార్యక్రమంలో బాగంగా మధిర జూనియర్ సివిల్‌జడ్జి,అదనపు జడ్జి కోర్టుల్లో,ద్వితీయశ్రేణికోర్టు పరిధిలో మొత్తం 2636కేసులు పరిష్కారమయ్యాయి. ఈకేసులలో ప్రధాన కోర్టులో 1031కేసులకు గాను రూ.1.73,200లు జరిమానాగా, అదనపు కోర్టులో 1223కేసులకు గాను రూ.2,52, 225లను, ద్వితీయశ్రేణికోర్టులో 374కేసులతో పాటు 6సివిల్ కేసులను పరిష్కరించడం జరిగినట్లు న్యాయసేవాసాధికారత సంస్థ కార్యదర్శి జడ్జి కార్తికరెడ్డి తెలిపారు. లోక్‌అదాలత్ సందర్భంగా కోర్టు ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో జడ్జి మాట్లాడుతూ రాజీమార్గంగా కక్షిదారులు కోర్టుల్లో ఉన్న కేసులను



పరిష్కరించుకోవడం మంచిపరిణామమన్నారు. సమాజంలో స్నేహభావంతో మెలగాలని, చట్టాన్ని గౌరవిస్తూ సామాజికబాధ్యతలను కొనసాగిం చాలని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల వాతావరణ పరిస్థితులున్నాయని, ప్రజలు రాజ్యాంగం కల్పించిన ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని, ప్రజాస్వామ్యయుతంగా జరిగే ఈప్రక్రియలో వివాదాలకు, ఘర్షణలకు తావివ్వకుండా వ్యవహరించాలని ప్రజలను కోరారు. లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయడంలో సహకరించిన న్యాయవాదులు, పోలీస్‌అధికారులు, కోర్టుకానిస్టేబుల్‌లు, కోర్టుసిబ్బందిని ఆయన అభినందించారు. ఎపిపిలు ఎన్.నాగలక్ష్మి, జె.భద్రయ్య సీనియర్ న్యాయవాదులు వాసంశెట్టి కోటేశ్వరరావు, నంబూరు జనార్ధర్‌రావు, కట్టా వరాంగ్ణ చందర్‌రావు, చావలిరామారాజు,దేవరపల్లిసుబ్రహ్మణ్యం,నెల్లూరి రవి,జె.రమేష్,ఎం.సతీష్,గంధం,శ్రీనివాసరావు,కాకానివిజయ్,టి.వెంకట్రావ్‌లతో కోర్టు సిబ్బంది బి.వెంకన్న,ఎస్.దివి,శరత్,బి.హనీషా,ఎస్.గోపాలకృష్ణ,సరయు తదితరులున్నారు.

# చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ తెదేపాశ్రేణుల ధర్నా



## -అక్రమ అరెస్టును ఖండించిన నాయకులు

మధిర,సెప్టెంబర్9(ప్రభాతవార్త)

తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడును నాటకీయపరిణామాలతో నంద్యాలలో పోలీసులు అరెస్ట్‌చేయడాన్ని నిరసిస్తూ ఆపార్టీ శ్రేణులు ఖమ్మంపార్లమెంటరీ అధ్యక్షుండు డా.వాసిరెడ్డిరామనాధం ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో ధర్నాను నిర్వహించారు. పార్టీ కార్యాలయం నుండి వైఎస్సార్‌జంక్షన్ వరకు ప్రదర్శనగా వచ్చిన వీరు జంక్షన్‌వద్ద రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తంచేసారు. ఈసందర్భంగా డా.వాసిరెడ్డి, ఉపాధ్యక్షుడు మల్లాదిహనుమంతరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రంలో లాఅండ్‌ఆర్డర్ గతితప్పిందన్నారు. కుట్రలతో, అక్రమకేసులను బనాయిస్తూ ప్రభుత్వం తెలుగుదేశంపార్టీ నాయకులపై చేస్తున్న ఆగడాలు, దాడులను కొనసాగించడను ప్రశ్నిస్తూ ఎపిరాష్ట్రవ్యాప్తంగా యాత్రలను చేస్తున్న క్రమంలో అటు యువగళంతో లోకేష్ చేస్తున్న యాత్రలతో ప్రజల్లో వస్తున్న స్పందనను అడ్డుకునేప్రయత్నంలో బాగంగా ఏసంబంధం లేకపోయినా ప్రభుత్వం తనపరిధిలోని విభాగాలను ప్రేరేపిస్తూ పైశాచిక ఆనందంతో చంద్రబాబును అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. ఈచర్యలను ప్రజాస్వామ్యవాదులు తీవ్రంగా ఖండించాలని,తక్షణమే చంద్రబాబును బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్‌చేసారు. ప్రజలపక్షాన నిలబడి పారదర్శకపాలనను అందించిన చంద్రబాబుకు పార్టీతో పాటు ప్రజలు అండగా ఉన్నారని, జగన్‌ప్రభుత్వం చేస్తున్న చర్యలను ఎదుర్కొనడంతో పాటు చట్టం న్యాయపరిధిలో పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈకార్యక్రమంలో పెద్దఎత్తున పార్టీకి చెందిన నాయకులు పాల్గొన్నారు. అలాగే రాజకీయాలకు అతీతంగా చంద్రబాబు అరెస్ట్‌ను నిరసిస్తూ ఆయన సామాజికవర్గానికి చెందిన కాంగ్రెస్,బిఆర్‌ఎస్,సిపిఎం పార్టీలకు చెందిన నాయకులు ప్రకటనలు చేసారు.

# శ్రీనిధి'లో ఘనంగా ఫ్రెషర్స్‌డే

## -అలరించిన 'జబర్దస్త్‌టీం' కళాకారులు

మధిర,సెప్టెంబర్9(ప్రభాతవార్త)



పట్టణంలోని శ్రీనిధి జూనియర్ కళాశాల విద్యార్థుల ఫ్రెషర్స్‌డే కార్యక్రమాన్ని శనివారం స్థానిక రెడ్డిగార్డెన్స్‌లో నిర్వహించారు. ప్రిన్సిపాల్ టి.రమేష్ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమాన్ని కళాశాల ఛైర్మన్ అనిల్‌కుమార్‌నెహ్రూతో పాటు పలువురు అతిధులు జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా అనిల్‌నెహ్రూ మాట్లాడుతూ,ఇంటర్‌విద్య ప్రతివిద్యార్థి భవిష్యత్‌కు పునాదిగా నిలుస్తుందని, ప్రస్తుత ప్రాపంచీకృత జీవనవిధానంలో మెరుగైన విద్యను అభ్యసించడం ద్వారానే భవిష్యత్‌లో ఉన్నత లక్ష్యాలతో కూడిన స్థితికి చేరుకోవడం సాధ్యమౌతుందన్నారు. విద్యార్థులు భవిష్యత్ లక్ష్యాన్ని నిర్దేశించుకుని ప్రణాళికతో చదవుకోవడం ద్వారానే లక్ష్యం నెరవేరేందుకు మార్గం సులభం కావడంతో పాటు తల్లితండ్రుల ఆశయాలను నెరవేర్చగలవారవుతారని, దీనిని ప్రతిఒక్క విద్యార్థి ఆచరణలోకి తీసుకోవాలని కోరారు. అనంతరం జబర్దస్త్ యాదమరాజు టీం తో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈకార్యక్రమంలో శ్రీనిధి డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ శ్యాంప్రసాద్, జూనియర్,డిగ్రీ కళాశాలలకు చెందిన అధ్యాపకులు,భోదనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహాన్నదానంతో ముగిసిన బ్రహ్మోత్సవాలు

మధిర,సెప్టెంబర్9(ప్రభాతవార్త)

మధిర మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రావణమాస బ్రహ్మోత్స వాలలో బాగంగా గడిచిన పదిరోజులుగా నిర్వహించిన కార్యక్రమాలు శనివారంతో ముగిసాయి. న మహాన్నదానం కార్యక్రమానికి మున్సిపల్ వైస్‌ఛైర్మన్ శీలం విద్యాలత వెంకటరెడ్డి, మేడికొండకళ్యాణికిరణ్‌లు ప్రారంభించారు. శాస్త్రోక్తంగా కొనసాగిన బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయకమిటీతో పాటు గ్రామస్తులు ఏర్పాట్లు చేయడంతో పాటు రోజువారి స్వామివారికి హోమాలు,పూజలు ప్రసాదవితరణ కార్యక్రమాలను నిర్వహించారు.

## చొప్పకట్లపాలెం అంగన్‌వాడీ కేంద్రానికి వితరణ



ప్రభాతవార్త బోనకల్ సెప్టెంబర్ 09

మండల పరిధిలోని చొప్పకట్లపాలెం అంగన్‌వాడీ కేంద్రానికి ఖమ్మం జిల్లా ఎన్ఆర్ఐ ఫౌండేషన్ వారి సహకారంతో రూ.25 వేలు విలువ చేసే డిజిటల్ క్లాస్‌రూం ఉపకరణాన్ని శనివారం అందజేశారు. గ్రామానికి చెందిన తన్నీరు కోటేశ్వరరావు, మాధవి దంపతులు వారి తండ్రి తన్నీరు విశ్వనాథం జ్ఞాపకార్థం ఈ ఉపకరణాన్ని అందజేశారు. ఈ గ్రామంలో ఉన్న మరో అంగన్‌వాడీ కేంద్రానికి త్వరలోనే డిజిటల్ క్లాస్‌రూం ఉపకరణాన్ని అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ సభ్యులు బయ్యన బాబు, తన్నీరు కోటేశ్వరరావు, సుబ్బారెడ్డి, సర్పంచ్ యర్రంశెట్టి సుబ్బారావు, అంగన్‌వాడీ టీచర్లు జయమ్మ, రమాదేవి, గ్రామస్తులు తాళ్లూరి రామారావు, ఎడ్లపల్లి కొండలరావు, సామల కొండల రావు, కొమ్మినేని వెంకటేశ్వర్లు, బాలు పుల్లయ్య, తోటకూరి శ్రీనివాసరావు, బొగ్గవరపు రామచంద్రయ్య పాల్గొన్నారు.

## 10న చిట్యాల ఐలమ్మ వర్ధంతి, 26న జయంతి



ప్రభాతవార్త బోనకల్ సెప్టెంబర్ 09

తెలంగాణ సాయుధ పోరాట వీరనారి, ధీరవనిత చిట్యాల ఐలమ్మ ఉద్యమస్ఫూర్తిని అనతికాలంలోనే వెలుగులోకి తెచ్చి ప్రాధాన్యతన్నిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి కెసిఆర్‌కు దక్కిందని రజక సంఘాల రాష్ట్ర చీఫ్ అడ్వయిజర్ కొండూరు సత్యనారాయణ, రజక సంఘాల సమితి రాష్ట్ర కోకన్వీనర్ తమ్మారపు బ్రహ్మయ్య అన్నారు.భూమి కోసం భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తికోసం జరిగిన పోరాటంలో ముందు భాగాన నిలబడి పోరాడిన వీరనారి ఐలమ్మ అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో తన ఇల్లునే కార్యాలయంగా మార్చి తన కుటుంబాన్ని పోరుబాటలో నడిపిందన్నారు. 'బాంచన్ నీ కాల్మొక్తా' అని బతికే రోజుల్లో విసునూరు దేశ్‌ముఖ్, ఆ ప్రాంత భూస్వాములకు వ్యతిరేకంగా ఐలమ్మ చేసిన పో రాటం మలిదశ తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిందన్నారు. ఐలమ్మను తెలంగాణ తల్లిగా గుర్తించి 2021న రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 10న వర్ధంతి, 26 న ఆమె జయంతి ఉత్సవాలు అధికారికంగా నిర్వహించే నిర్ణయం చారిత్రాత్మకమన్నారు.ఈ మేరకు జిల్లా కేంద్రాలు, రాష్ట్ర స్థాయిల్లో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించేందుకు సిఎం బిసి సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ద్వారా రాష్ట్ర ఫెడరేషన్ ఎండికి ఉత్తర్వులు ఆదేశాలు జారీ చేశారన్నారు. అందుకు తెలంగాణ రజక సంఘాలు ముఖ్యమంత్రికి అభినందలు తెలియజేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వల్లకొండ శ్రీనివాసరావు, తమ్మారపు వెంకటేశ్వర్లు, జక్కుల రామారావు, రేగళ్ల శ్రీకాంత్, ఈలప్రోలు కృష్ణ, తమ్మారపు భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

# కీమాతండాలో గృహలక్ష్మి పథకం ప్రారంభం : ఎమ్మెల్యే శంకర్‌నాయక్

నెల్లికుదురు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



ఇప్పటి ముఖ్యమంత్రి నాటి తెలంగాణ ఉద్యమనేత కేసిఆర్ తండా నిద్రలో బాగంగా మండలంలోని కీమా తండాలో నిద్రించారు.ఈ క్రమంలో గృహలక్ష్మి పథకాన్ని ముఖ్యమంత్రి కేసిఆర్ నిద్రించిన తండాకు చెందిన విజయనారాయణనాయక్ కుటుంబానికి మంజూరి చేసినందున ఎమ్మెల్యే శంకర్‌నాయక్ చేతుల మీదుగా ప్రారంభించడంతో పాటు తండాకు మరో పది గృహలక్ష్మి లబ్దిదారులకు పట్టాలు అందచేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్‌నాయక్ మాట్లాడుతూ....తెలంగాణ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కేసిఆర్ సబ్బండ వర్గాల ప్రజల సంక్షేమానికి కృషిచేస్తున్నారన్నారు. నాడు తెలంగాణ ఉద్యమంలో మహనేత కేసిఆర్ నిద్రించిన ఇంటికి నేడు గృహలక్ష్మి పథకం అందచేయడం ,తెలంగాణ నేడు ఇక్కడినుండే గృహలక్ష్మి పథకాన్ని ప్రారంభించడం శుభపరిణామం అన్నారు.అంతకు ముందు తారసింగ్‌బావి ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు, మేఖపోతుల జడ్పిటీసి శ్రీనివాస్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మెన్లు కాసం లక్ష్మారెడ్డి,పొనుగోటి దేవేందర్‌రావు,గుండా వెంకన్న, మండలపార్టీ అధ్యక్షులు,వర్కింగ్ అధ్యక్షులు పరుపాటి వెంకట్‌రెడ్డి,యాసం రమేష్, హానమతండ సర్పంచ్ శారద హానుమనాయక్, రత్తిరాంత సర్పంచ్ బిక్కునాయక్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఆకుల జగ్గయ్య,యాదవసంఘం మండల అధ్యక్షులు బొల్లు లింగమూర్తి,బొల్లు మురళిలతోపాటు పలువురు నాయకులు ,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పోరాటాలతోనే ఎరుకల సమస్యలు పరిష్కారం

తొర్రూరు,సెప్టెంబర్ 09,ప్రభాతవార్త



అనాధిగా అణిచివేతకు గురవుతున్న ఎరుకల సామాజిక వర్గ సమస్యల పరిష్కారానికి పోరాటాలే శరణ్యమని తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కూతాటి కుమార్ అన్నారు.శనివారం స్థానిక ఎల్‌వైఆర్ గార్డెన్‌లో నిర్వహించిన ఎరుకల సంఘం మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలు నడిగడ్డ శైలజ ఆధ్వర్యంలో మహిళ రణభేరి సభ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా హాజరైనకుమార్ మాట్లాడుతూ 77 సంవత్సరాలైన ఎరుకల మహిళల బతుకులు నేటికి మారలేదన్నారు.పాలకుల నిర్లక్ష్యం వల్ల మహిళల్లో నిరక్షరాస్యత రేటు ఎక్కువగా ఉందన్నారు. విద్య వైపు ప్రోత్సహించడంలో ప్రభుత్వాల కృషి నామ మాత్రమేన్నాన్నారు.మహిళలు పందులను పెంచుకుంటూ కూలి పనులు తదితర పనులు చేసుకుంటూ దుర్భర జీవితాన్ని గడుపుతున్నారన్నారు.రాష్ట్రంలో 7 లక్షల మంది ఆదివాసి,ఎరుకల సామాజిక వర్గ జనాభా ఉందని దామాష ప్రకారం ఎమ్మెల్యే,ఎంపి సీట్లు కేటాయించడం లేదన్నారు.ఎరుకల సామాజిక వర్గానికి చెందిన కుర్ర సత్యనారాయణను ఎమ్మెల్సీగా ఎంపిక చేయడం సంతోషకరమని తెలిపారు. సంఘం జిల్లా అధ్యక్షుడు పేరం వీరస్వామి, శ్రీనివాస్, ఎల్లేష్,నరేష ,వీరేందర్,మహిళ నాయకులు, శంకరమ్మ ,ఉపేంద్ర, మానస, నాగమణి, రమాదేవి, కవిత, తిరుపతి, సారంగం, వెంకన్న, ఉపేందర్,పాపయ్య,వీరభద్రం,యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి క్వార్టర్స్‌లో కొండ చిలువ కలకలం

కోల్‌బెల్ట్, సెప్టెంబర్09, ప్రభాతవార్త

మంజూర్‌నగర్ సింగరేణి ఆసుపత్రి క్వార్టర్స్ లో శనివారం కొండ చిలువ సంచారం కలకలం సృష్టించింది. నిత్యం జన సంచారం కలిగిన క్వార్టర్స్ లో కొండ చిలువ పిల్ల సంచరించటంతో ఆందోళనకు గురైన కార్మికులు ఎట్టకేలకు చంపివేశారు. ఇదిలా ఉండగా పిల్ల సంచరించగా దాని తల్లి సైతం సమీపంతో ఎక్కడ ఉందో ఏ సమయంలో క్వార్టర్స్ కు వస్తుందనే భయంతో ఆందోళన చెందుతున్నారు. ఈ విషయంలో సింగరేణి అధికారుల స్పందించి తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.



## పోరాటాలతోనే ఎరుకల సమస్యలు పరిష్కారం

### -టీపీవైఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కూతాటి కుమార్

తొర్రూరు,సెప్టెంబర్ 09,ప్రభాతవార్త,

అనాధిగా అణిచివేతకు గురవుతున్న ఎరుకల సామాజిక వర్గ సమస్యల పరిష్కారానికి పోరాటాలే శరణ్యమని తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కూతాటి కుమార్ అన్నారు.శనివారం స్థానిక ఎల్‌వైఆర్ గార్డెన్‌లో నిర్వహించిన ఎరుకల సంఘం మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలు నడిగడ్డ శైలజ ఆధ్వర్యంలో మహిళ రణభేరి సభ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కుమార్ మాట్లాడుతూ 77 సంవత్సరాలైన ఎరుకల మహిళల బతుకులు నేటికి మారలేదన్నారు.పాలకుల నిర్లక్ష్యం వల్ల మహిళల్లో నిరక్షరాస్యత రేటు ఎక్కువగా ఉందన్నారు. విద్య వైపు ప్రోత్సహించడంలో ప్రభుత్వాల కృషి నామ మాత్రమేన్నాన్నారు.మహిళలు పందులను పెంచుకుంటూ కూలి పనులు తదితర పనులు చేసుకుంటూ దుర్భర జీవితాన్ని గడుపుతున్నారన్నారు.రాష్ట్రంలో 7 లక్షల మంది ఆదివాసి,ఎరుకల సామాజిక వర్గ జనాభా ఉందని దామాష ప్రకారం ఎమ్మెల్యే,ఎంపి సీట్లు కేటాయించడం లేదన్నారు.ఎరుకల సామాజిక వర్గానికి చెందిన కుర్ర సత్యనారాయణను ఎమ్మెల్సీగా ఎంపిక చేయడం సంతోషకరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు పేరం వీరస్వామి, శ్రీనివాస్, ఎల్లేష్,నరేష ,వీరేందర్,మహిళ నాయకులు, శంకరమ్మ, ఉపేంద్ర,మానస,నాగమణి,రమాదేవి,కవిత,తిరుపతి,సారంగం,వెంకన్న,ఉపే ఎందర్,పాపయ్య,వీరభద్రం,యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంబులెన్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే శంకర్‌నాయక్

ఇనుగుర్తి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఎంపి నిదులతో ఎంపి వద్దిరాజు రవిచంద్ర సమకూర్చిన అంబులెన్సును శనివారం బిఆర్ఎస్ నేత వద్దిరాజు కిషన్‌తో కలిసిస్థానిక ఎమ్మెల్యే శంకర్‌నాయక్ చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ఎంపి వద్దిరాజు రవిచంద్రతో పోన్లో ఎమ్మెల్యే మాట్లాడుతున్న క్రమంలో మండల కేంద్రంలోని ప్రాథమిక ఆస్పత్రి కాంపౌండ్ గోడ నిర్మాణానికి సహకరించాలనడంతో తన ఎంపి నిధులనుండి రూ.10లక్షలు ఇస్తామనడంతో ఎమ్మెల్యే తన నిధులతో రూ.10లక్షలు ఇస్తామని మొత్తం రూ.20లక్షలతో కాంపౌండ్ గోడ నిర్మాణం చేయాలని సూచించారు.అదే విదంగా అతిత్వరలో పోలీస్‌స్టేషన్,ఎంపిడిఓ కార్యాలయాలకు శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్‌నాయకులు వద్దిరాజు కిషన్,దేవేందర్,డిఎంహెచ్ఓ అంబరీష్, ఎంపిపి ఓలం చంద్రమోహాన్, జడ్పిటీసి శ్రీనాద్‌రెడ్డి,సర్పంచ్ దార్ల రాంమూర్తి, ఎంపిటీసి పింగిలి రజిత,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మహేందర్‌రెడ్డితోపాటు పలుగ్రామాల ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## డోర్నకల్ బిజేపి ఎమ్మెల్యే అభ్యర్దిగా సంగీత ధరఖాస్తు

నర్సింహులపేట,సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో డోర్నకల్ నియోజకవర్గం నుండి బిజేపి అభ్యర్దిగా పోటీ చేయడానికి ఎమ్మెల్యే అభ్యర్దిగా స్థానిక జడ్పిటీసి భూక్య సంగీత హైద్రాబాద్‌లోని బిజేపి కార్యాలయంలో ధరఖాస్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ...తాను మండల ప్రజలకు ఒక్కసారి ఎంపిటీసిగా,రెండు సార్లు జడ్పిటీసి గెలిచి సేవలందించామన్నారు.ప్రజల అశీర్వాదంతో డోర్నకల్ నియోజకవర్గ ప్రజలకు సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో ఎమ్మెల్యే ధరఖాస్తు చేసుకున్నామన్నారు.తప్పకుండా బారీ మేజారీటితో బిజేపి అభ్యర్దిగా గెలువడం ఖాయమన్నారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ జక్కిసాయి తదితరులున్నారు.

## విగ్రహాల ఏర్పాటుకు స్దల పరిశీలన

మహాబూబాబాద్,సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో స్వామి వివేకానంద, కొమురం భీం విగ్రహాల ఏర్పాటుకు అధికారులతో శనివారం కలిసి స్ధల పరిశీలన చేస్తున్నట్లు మున్సిఫల్ చైర్మెన్ డాక్టర్ పాల్వాయి రాంమోహాన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....గతంలో రోడ్డు వెడెల్పు పనుల్లో తీసివేసిన స్వామి వివేకానంద, కొమురం భీం విగ్రహాలను మున్సిఫాలిటీ ఆద్వర్యంలో తిరిగి పునరుద్దరించాలని కమిటీ సిఫారస్ మేరకు అన్ని హంగులతో కూడిన విగ్రహాలను ఏర్పాటుచేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ ఫరీద్,డిఈ ఉపేందర్, బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ చిట్యాల జనార్దన్,13వ వార్డు కౌన్సిలర్ దండెబోయిన వెంకన్న, మంగళంపల్లి రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ వర్దంతి కరపత్రికావిష్కరణ

నెల్లికుదురు,సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

నేడు సెప్టెంబర్ 10న పురస్కరించుకుని తెలంగాణ సాయుధ పోరాటయోదురాలు చాకలి ఐలమ్మ 38వ వర్దంతి వేడుకకు సంబందించిన కరపత్రాన్ని రజకసంఘం ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షులు వరిపెల్లి పూర్ణచందర్,జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య,మండల అధ్యక్షులు వరిపెల్లి ఉప్పలయ్యలు నెల్లికుదురు పట్టణ రజక నాయకులతో కలిసి ఆవిష్కరించారు. గ్రామశాఖ అధ్యక్షులు రత్నపురం యాకయ్య, కమిటీ సభ్యులు కందగట్ల వెంకటేష్, వి మల్లయ్య, యాకయ్య,లక్ష్మయ్య,వీరభద్రం,వెంకన్న,అర్ వెంకన్న, వి వెంకన్న,బి శ్రీనివాస్, వి శ్రీనివాసన,ఈశ్వర్,మురళి,మహేష్ పాల్గొన్నారు.



# అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ మాస కార్యక్రమాలు

**గూడూరు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**

పోషణ మాసోత్సవ కార్యక్రమాల్లో భాగంగా మండలంలోని వివిధ అంగన్‌వాడీ కేంద్రాలో పోషకాహార ప్రాధాన్యతపై అవగాహన కలిగించే విధంగా పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈనెల 1 నుండి పోషకమాసోత్సవాలు ప్రారంభం కాగా అంగన్‌వాడీ కేం ద్రాల పరిధిలో లబ్ధిదారులుగా నమోదై ఉన్న గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలను కేంద్రాలకు రప్పించి పోషకాహారం తీసుకోవాల్సిన అవసరాల గురించి వివరిస్తున్నారు. కృత్యాల ప్రదర్శనలతో అవగాహన కలిగించే ప్రయత్నం చేస్తున్నారు. సెక్టార్ల వారీగా ఒక కేంద్రాన్ని ఎంపిక చేసుకొని అక్కడే గర్భిణీలకు సీమంతాలు, చిన్నపిల్లలకు అన్న ప్రాశన, ఉయ్యాల వేడుకలు నిర్వహిస్తున్నారు. పోషకాలు పుష్కలంగా అందే ఆకుకూరలు, కూరగాయలు, సిరి ధాన్యాలను ప్రదర్శించి వాటి ప్రాధాన్యతను వివరిస్తున్నారు. పోషకాహార లోపం వల్ల వచ్చే వ్యాధులు, వాటిని అధిగమించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను, వర్షాకాలంలో సీజనల్ వ్యాధులను ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరిస్తున్నారు. గర్భిణీలు, చిన్న పిల్లల్లో రక్తహీనతకు కారణాలు, వారికి పోషకాహారం అందించే విధానాల గురించి కూడా అవగాహన కలిగిస్తున్నారు. అంగన్వాడీ సూపర్‌వైజర్ల పర్యవేక్షణలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఆశ వర్కర్లను భాగస్వాములను చేస్తూ పోషణ మాస కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈమేరకు మండలంలోని జగన్నాయకులగూడెం, మచ్చర్ల అంగన్వాడీ కేంద్రాల్లో ఈ కార్యక్రమాలు నిర్వహించినట్లు గూడూరు ఐసిడిఎస్ అధికారులు తెలిపారు.






# విద్యాలయాల్లో ఓటరు అవగాహన

**గూడూరు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**

మండలంలోని దామరవంచ గిరిజన గురుకులం, బ్రాహ్మణపల్లి కస్తూర్బా బాలికల గురుకుల విద్యాలయాల్లో శనివారం తహసిల్దార్ అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో ఓటరు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఈనెల 1 నుండి మండలంలో ఓటరు అవగాహన ప్రచార రథాన్ని తిప్పుతున్న విషయం తెలిసిందే. దీని ద్వారా ఓటు హక్కు వయసు వచ్చిన యువతీయువకులందరూ ఓటర్ల జాబితాలో పేర్లు నమోదు చేసుకోవాలని చెప్పడంతో పాటు ఇవిఎం, వివిపాట్‌ల వినియోగం గురించి



అవగాహన కలిగిస్తున్నారు. ఈ క్రమంలో ఈ ప్రచార రథంతో పాటు గురుకుల విద్యాలయాలను సందర్శించిన తహసిల్దార్ కళాశాల విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ఓటరు నమోదు గురించి అవగాహన కలిగించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రాధాన్యత గురించి వివరించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లను ఉపయోగించి ఓటు ఎలా వేయాలనేదాని గురించి కూడా వారికి ప్రత్యక్షంగా వివరించారు. దామరవంచ గురుకులంలో ఓటు హక్కు వయసు కలిగిన వారిని 23 మందిని గుర్తించగా అందులో అప్పటికే 5గురు తమ పేర్లు ఓటరుజాబితాలో నమోదు చేసుకొని ఓటర్ ఐడి కార్డులు కూడా పొందారని, మిగిలిన విద్యార్థులు ఓటర్‌జాబితాలో తమ పేర్ల నమోదు కొరకు దరఖాస్తు చేసుకున్నారని తహసిల్దార్ తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో దామరవంచ ప్రిన్సిపాల్ ముత్తయ్య, గురుకులం సిబ్బంది పాల్గొన్నారు.

# కార్పెంటర్ దంపతులను సన్మానించిన ఎమ్మెల్యే



**గంగారం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**

వడ్రంగి వృత్తిలో తన నైపుణ్యాన్ని ప్రదర్శించి ప్రముఖుల ప్రశంసలు అందుకున్న మండలంలోని కాటినాగారం గ్రామానికి చెందిన కార్పెంటర్ కాసుల కృష్ణమూర్తి దంపతులను ములుగు ఎమ్మెల్యే డాక్టర్ ధనసరి సీతక్క శనివారం సన్మానించారు. మండలంలో తన పర్యటన సందర్భంగా శనివారం ఈ దంపతుల గురించి తెలుసుకున్న ఎమ్మెల్యే వారిని అభినందించి శాలువాతో సత్కరించారు. కొద్ది రోజుల క్రితం సత్యనారాయణస్వామి వ్రత పీటను సూట్‌కేసులో పెట్టుకొని వెళ్లే విధంగా రూపొందించి తయారు చేసిన కృష్ణమూర్తి రాష్ట్ర ఐటి, మున్సిపల్‌శాఖల మంత్రి కెటిఆర్ ప్రశంసలు అందుకున్నాడు. ఆ తర్వాత కృష్ణమూర్తి ప్రతిభను తెలుసుకున్న జిల్లా కలెక్టర్ శశాంక కూడా ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా ఎమ్మెల్యే సీతక్క కూడా అభినందించి సన్మానించారు. తన వృత్తిలో మరింత ప్రతిభను ప్రదర్శించి మంచి గుర్తింపు తెచ్చుకోవాలని సీతక్క అభిలషించారు. ఈ అభినందన కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు, ఎంపిపి సువర్ణపాక సరోజనజగ్గారావు, జెడ్పిటిసి ఈసం రమసురేష్, ఎంపిటిసి మూడిగ వీరభద్రపోతయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తహసీల్దార్ ఆధ్వర్యంలో కాళోజి జయంతి



**గూడూరు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**

ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజి నారాయణరావు జయంతి వేడుకలను గూడూరు తహసిల్దార్ అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం ఆ కార్యా లయంలో ఘనంగా నిర్వహించారు. ఈమేరకు తహసిల్దార్ ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రజాకవి కాళోజి తన రచనల ద్వారా తెలంగాణ ప్రజలకు అందించిన స్ఫూర్తిని ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ శ్రీనాథ్‌రెడ్డి, ఎంఆర్ఐ మల్లయ్య, సీనియర్‌అసిస్టెంట్ సూరయ్య, సర్వేయర్ భాస్కర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**మట్టెవాడ గ్రామంలో..**

మండలంలోని మట్టెవాడ గిరిజన ఆశ్రమోన్నత పాఠశాలలో కూడా శనివారం ప్రజాకవి కాళోజి జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజి చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాపయ్య, వెంకన్న, వీరస్వామి, ఎఎన్ఎం సరిత పాల్గొన్నారు.

# దొరవారితిమ్మాపురం గ్రామంలో వైద్య శిబిరం



**గూడూరు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**

మండలంలోని మారుమూల అటవీ ప్రాంతంలో ఉన్న దొరవారి తిమ్మాపురం గిరిజన గ్రామాన్ని శనివారం అయోధ్యాపురం పిహెచ్‌సి వైద్య సిబ్బంది సందర్శించారు. సీజనల్ వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్న క్రమంలో దొరవారితిమ్మాపురం గ్రామంలో కూడా వైద్య శిబిరం నిర్వహించారు. గత కొన్ని రోజులుగా వర్షం కురుస్తు గ్రామానికి వెళ్లేందుకు రోడ్డు సరిగా లేకున్నా తరలి వెళ్లిన వైద్య సిబ్బంది గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. చిన్నచిన్న ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న 42 మందిని పరీక్షించి మందులు ఇవ్వడం జరిగిందని, ఇందులో ఇద్దరు జ్వరంతో బాధపడుతున్నట్లు గుర్తించి వారి రక్తనమూనాలు సేకరించి వారికి కూడా మందులు ఇవ్వడం జరిగిందని సిబ్బంది తెలిపారు. శిబిర నిర్వహణ అనంతరం ఇంటింటికి వెళ్లిన వైద్య సిబ్బంది వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కలిగించారు. సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే పరిసరాల పరిశుభ్రత ముఖ్యమని, దోమలకు దూరంగా ఉంటే డెంగీ, మలేరియా వంటి వ్యాధులకు దూరంగా ఉండొచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ మంగ్తియా, హెచ్‌వి సర్దార్‌బాబు, ఎల్‌టి కృష్ణ, ఎఎన్ఎంలు కవిత, పుష్పలత, నర్స్ రజిత, ఆశ వర్కర్లు సీతమ్మ, జయ పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు కనీస వేతనం చెల్లించాలి

**కేసముద్రం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**

రాష్ట్ర వ్యాప్తంగా పని చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లకు కనీస వేతనంగా నెలకు రూ.26 వేలు చెల్లించాలని సిఐటియు మండల కార్యదర్శి జల్లె జయరాజ్ డిమాండ్ చేసారు. గత కొన్నేళ్లుగా అంగన్‌వాడీల న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని చేస్తున్న డిమాండ్లను ప్రభుత్వం పెడచెవిన పెడుతున్నదన్నారు. ఈమేరకు సిఐటియు రాష్ట్ర కమిటి జెఏసి పిలుపులో భాగంగా ఈనెల 11 నుండి అంగన్వాడీలు నిరవధిక సమ్మెకు దిగుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అంగన్వాడీల డిమాండ్లను అమలు చేయాలన్నారు. వారికి ఉద్యోగ భద్రత కల్పిస్తూ కనీసవేతనాలు చెల్లించాలని, పిఎఫ్, ఈఎస్‌ఐ సౌకర్యాలు, రూ.10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, వేతనంలో సగం మొత్తాన్ని నెలనెల పెన్షన్‌గా చెల్లించాలని డిమాండ్ చేసారు. అంగన్వాడీల సమ్మెకు సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. మంగమ్మ, రజిని, నాగేంద్ర, వినోద పాల్గొన్నారు.



# పిఎసిఎస్ డైరెక్టర్ కుటుంబానికి ఆర్థికసాయం

**కొత్తగూడ సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**

మండలంలోని వేలుబెల్లి గ్రామానికి చెందిన పిఎసిఎస్ డైరెక్టర్, మాజీ సర్పంచ్ సిద్దబోయిన లక్ష్మయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. పేదరికంలో ఉన్న వారి కుటుంబానికి బిఆర్ఎస్ కొత్తగూడ మండల కమిటీ ద్వారా మండల అధ్యక్షుడు కొమ్మనబోయిన వేణు, తెలంగాణ ఉద్యోగుల సంఘం నాయకులు ఈసం స్వామిల ఆధ్వర్యంలో రూ 10 వేలు ఆర్థిక సహాయం



అందజేశారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ తాడిత,పీడిత ప్రజల కోసం విప్లవ మార్గాలను ఎంచుకొని తన బాల్యం నుండే నిస్వార్థంగా,నిజాయితీగా పనిచేసి ప్రజల మన్ననలను పొందాడన్నారు. వారి కుటుంబానికి ఎల్లవేళలా పార్టీ అండగా ఉంటుందని, ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకోవడమే బిఆర్ఎస్ ప్రధాన లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆధికార ప్రతినిధి నెహ్రూ నాయక్,ఎంపీటీసీ మోకాళ్ళ సంతోషరాణి వెంకటేష్, గంగారం మండల అధ్యక్షులు ఈసం సమ్మయ్య, బానోతు వీరన్న,అజ్మీర రాజన్న, రమేష్, గుగులోతు అశోక్ తదితరులు ఉన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ ద్వారా 3885కేసుల పరిష్కారం

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్ర శర్మ




**జనగామ టౌన్, సెప్టెంబరు 9 ప్రభాతవార్త :** కక్షి దారులందరు జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, చైర్మన్ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ డి.రవీంద్ర శర్మ తెలిపారు. శనివారం జాతీయ లోక్ అదాలత్‌ను జనగామ జిల్లా కోర్టు ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లాన్యాయసేవ అధికారసంస్థ చైర్మన్ రవీంద్ర శర్మ హాజరై ప్రారంభించి మాట్లాడుతూ కక్షి దారులందరూ కూడా జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని, లోక్ అదాలత్‌కు ఐదు బెంచ్‌లు ఏర్పాటు చేయడం జరిగిందని, మొదటి బెంచ్ ప్రిన్సిపల్ డ్రిస్టిక్ట్ జడ్జి, డిస్ట్రిక్ట లీగల్ సర్వీస్ అథారిటీ చైర్మన్ డి.రవీంద్ర శర్మ, రెండవ బెంచ్ సీనియర్ సివిల్‌జడ్జి సి.విక్రమ్, మూడవ బెంచ్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి ఇ.సుచరిత, నాల్గవ బెంచ్ అదనపు జూనియర్ సివిల్ జడ్జి సిహెచ్.నర్మద, ఐదవ బెంచ్ స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్‌క్లాస్ మెజిస్ట్రేట్ డి.వెంకట రామనర్సయ్య అని తెలిపారు. శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో అత్యధిక కేసులు పరిష్కరించడం జరిగిందని, ఇందులో సివిల్ కేసులు 167, క్రిమినల్ కేసులు 3136, ప్రీ లిటిగేషన్ కేసులు 582 మొత్తం 3885కేసులు పరిష్కరించబడ్డాయని తెలిపారు. మొత్తం కేసుల ద్వారా రూ.17,89,770 నగదు వసూలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి బ్యాంక్ మేనేజర్లు, పోలీస్‌శాఖ అధికారులు, బీఎస్ఎన్ఎల్ టెలికాం అధికారులు, వివిధ రకాల ఇన్సూరెన్స్ కంపెనీలు పాల్గొన్నట్లు తెలిపారు. అదేవిధగా జాతీయ లోక్ అదాలత్‌కు వచ్చిన కక్షిదారులకు అందరికి మధ్యాహ్నం భోజన సదుపాయం జిల్లా న్యాయసేవా అధికారసంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్‌జడ్జి సి.విక్రమ్ ఆధ్వర్యంలో లయన్స్‌క్లబ్ వారి సహకారంతో కక్షిదారులందరికి భోజనం అందచేయడం జరిగిందన్నారు.

### జాతీయ లోక్ అదాల్‌లో అన్నప్రసాద వితరణ..:

లయన్స్‌క్లబ్ ఆఫ్‌జనగామ లయన్స్‌క్లబ్ ఆఫ్ సూర్య లయన్స్‌క్లబ్ ఆఫ్ శ్రీసాయి క్లబ్‌లు సంయుక్తంగా జనగామలోని కోర్టులో శనివారం జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా చాలామంది కక్షిదారులు హాజరవుతారని అక్కడ అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని కార్యక్రమ నిర్వాహకులు, లయన్స్ జోన్‌చైర్మన్ జైన రమేష్ తెలిపారు. కార్యక్రమంలో జనగామ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, చైర్మన్ జిల్లా న్యాయ సేవా అధికార సంస డి.రవీంద్రశర్మ, స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీ ఎస్.శ్రీనివాసరావు, జనగామ సీఐ ఎలబోయిన శ్రీనివాస్‌యాదవ్, లయన్స్ జిల్లా సర్వీసెస్ చైర్మన్ ప్రసాదరావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈకార్యక్రమంలో సుమారు నాలుగువందల మందికి అన్నప్రసాద వితరణ చేయడం జరిగింది. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు అంబటి రాజయ్య, రవినాయక్, రీజియన్ చైర్మన్ శ్రీరాజశేఖర్‌రెడ్డి, రాపాక విజయ్, లయన్స్ పెద్దలు పజ్జూరి గోపయ్య, ప్రతాప్‌రెడ్డి, సిద్దిమల్లయ్య, నరేందర్, నల్ల యాదగిరి, రఘు, శ్రీభాష్యం, తిరుమల్‌రెడ్డి పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌కు భారీ స్పందన

## ఒక్క రోజులోనే 2,772కేసుల పరిష్కారం

## భారత రాజ్యాంగం కల్పించిన చట్టాలను గౌరవిస్తూ ప్రజలు జీవించాలి.. వివాదాలకు తావులేని జీవితాలను ప్రజలు నిర్మించుకోవాలి

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.నారాయణ బాబు






**ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి**

భారత రాజ్యాంగ కల్పించిన చట్టాలను గౌరవిస్తూ ఎటువంటి వివాదాలకు తావులేని జీవితాలను ప్రజలు నిర్మించుకోవాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్, ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి పి.నారాయణ బాబు అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ప్రాంగణాల్లో శనివారం జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కక్షిదారులను ఉద్దేశించి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రసంగించారు. ఈకార్యక్రమంలో న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనీయర్ సివిల్ జడ్పీ కే.జయరాం రెడ్డి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జీ ఎన్,రామచంద్ర రావు, అసిస్టెంట్ కలెక్టర్, స్పెషల్ జ్యూడిషల్ మేజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ ఉమాశంకర్ ప్రసాద్, భూపాలపల్లి డిఎస్పీ అద్లూరి రాములు, బార్ అసోసియేషన్ ప్రసిడెంట్ అదులాపురం శ్రీనివాస్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ మెరుగు రవీందర్, న్యాయవాదులు, పోలీసు అధికారులు, కోర్టు సిబ్బంది, కక్షిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాజయ్యకు బీ-ఫామ్ ఇవ్వాలని గళమెత్తిన మహిళలు

## ఇల్లు అలకగానే పండుగకాదు

## చేర్పులు.. మార్పులు ఉంటాయి

## ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య

**స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 9 ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర సాధనలో అధికార కాంగ్రెస్‌పార్టీలో ఎమ్మెల్యే పదవిని త్యాగం చేసి కేసీఆర్ వెంట నడిచిన ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్యకు బీఫామ్ ఇవ్వాలని కోరుతూ నియోజకవర్గ మహిళలు డివిజన్‌కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం సమావేశమయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దళితులను గుడిలోకి బడిలోకి రానివ్వని జీవితాల్లోంచి ఎమ్మెల్యే రాజయ్య వలన ఇప్పుడిప్పుడే బయటకు బతుకుతున్నామని వాపోయారు. అటువంటి రాజన్నకు బీఫామ్ ఇవ్వాలని మహిళలమంతా పాదయాత్రగా వెళ్లిసీఎం కేసీఆర్‌ను కోరుతామన్నారు. అనంతరం ఎమ్మెల్యేను చూసి ఏడ్చారు. ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ నియోజకవర్గానికి ఎమ్మెల్యే బాస్ అని, సీఎం కేసీఆర్ ఎప్పుడో చెప్పారని పేర్కొన్నారు. జనవరి 17వరకు తాను ఎమ్మెల్యే పదవిలో ఉంటానని తెలిపారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను నియోజకవర్గంలో ఇంటింటికి చేరేవిధంగా తాను కృషిచేయడం జరిగిందన్నారు. 36శాతం మాదిగలున్నారని, ఒకశాతం మాత్రమే ఉపకులాలైన మాల, గోసంగి, డక్కలి ఉన్నారని పేర్కొన్నారు. ఇల్లు అలకగానే పండుగ కాదని మూడునాలుగు చోట్ల బీఫామ్ ఇచ్చేటప్పుడు మార్పులు చేర్పులు ఉంటాయని కేసీఆర్ చెప్పడం జరిగిందన్నారు. నిత్యం ప్రజల మధ్యలో తిరుగుతూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న తనకు బీఫామ్ ఇవ్వాలని ఈ విషయంలో సీఎం కేసీఆర్ ఒకసారి పునరాలోచించాలని ఎమ్మెల్యే రాజయ్య వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, ఎంపీపీ కందుల రేఖ గట్టయ్య, సర్పంచ్ తాటికొండ సురేష్‌కుమార్, మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్ పాల్గొన్నారు.





# మంగపేట మండలంలో విజృంభిస్తున్న డెంగ్యూ

## ముందస్తు చర్యలు ఎక్కడ

## ప్రాణాలు పోతున్నా పట్టింపేది

## నగరాలకు క్యూకడుతున్న జ్వర పీడితులు

**మంగపేట సెప్టెంబర్9, ప్రభాతవార్త**

వర్షాకాల ం ప్రారంభమైందంటే చాలు మంగపేట మండలంలో డెంగ్యూ, మలేరియా, విషజ్వరాలు విజృంభిస్తుంటాయని ప్రతీ సంవత్సరం ఈజ్వరాలతో అనేక మంది మృతి చెందుతున్నారని అయితే ప్రభుత్వ వైద్యశాలల్లో మెరుగైన వైద్యం లేకనే ప్రజలు మృత్యువాత పడుతున్నారు. మారుమూల గ్రామాలల్లో అసలు చెప్పే పరిస్థితే ఉండదు. చాలా మంది నిత్యం కూలి పనులు చేసుకుని రెక్కాడితే గానీ డొక్కాడని పరిస్థితి అటు వంటి నిరు పేదలు కార్పోరేట్ వైద్యం చేయించుకో లేక స్థానికంగా ఉన్న వైద్యులను ఆశ్రయిస్తున్నారు. వారు వైద్యం చేసి చేయిదాటి పోయే పరిస్థితి వస్తే కార్పోరేట్, పెద్దాసుపత్రులకు తీసుకెళ్ళాలని సూచిస్తున్నారు. ఇలోగా వారు మృతి చెందుతున్నారు. ఇటువ ంటి సంఘటనలు అనేకం ఉన్నాయి అయినా వైద్యాధికారులు నామమాత్రంగా వైద్యశిభిరాలు పెట్టి చేతులు దులుపు కుంటున్నారు. ఇంటింటా ఫీవర్ జర్వే జరిగిన సమయంలో జ్వరంతో బాదపడుతున్న వారికి ఎంతమందికి వైద్యం అందించారు అంటే అదీ ప్రశ్నార్ధకమే. అసలు మంగపేట మండలంలోనే కాదు బయట మండలాల్లో కూడా నిత్యం ఆర్ఎంపీ వైధ్యుల వద్ద రోగులు క్యూ కడుతుంటారు ప్రభుత్వ వైద్యశాలల వద్ద ఎంత మంది ఉంటారు అనేది అధికారులు ఆలోచన చేయాలి, ప్రభుత్వ వైద్యంపై ప్రజల్లో నమ్మకం లేదా అంటే ప్రశ్నార్ధకమే ఇప్పటికైనా వైధ్యాధికారులు గ్రామాల్లో సీజనల్ వ్యాధులపై ప్రత్యేక డ్రైవ్ పెట్టి మెరుగైన వైధాన్ని ప్రజలకు అందించాలని మండల ప్రజలు కోరుతున్నారు. మంగపేట మడలంలోని వాగొడ్డుగూడెంలోని ఎస్టీ కాలనీకి చెందిన మడి రామక్క(66) డెంగ్యూ జ్వరంతో బాదపడుతూ శనివారం ఉదయం వరంగల్ ఎంజీఎంలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. గత 5రోజులుగా జ్వరం వస్తుందని స్థానికంగా వైద్యం చేయించుకున్నా తగ్గక పోవడంతో ఏటూర్‌నాగారంలోని ఓప్రైవైట్ వైద్యశాలలో చికిత్స తీసుకున్నా తగ్గ లేదని జ్వర తీవ్రత ఎక్కువై ప్లేట్ లెట్స్ ఎక్కువగా పడిపోతున్నాయని గమనించిన వైధ్యుల సలహా మేరకు శుక్రవారం వరంగల్ ఎంజీఎంకు తరలించారు. శనివారం జ్వర తీవ్రత అధికం కావడంతో ఉదయం రామక్క మృతి చెందిందని వారు పేర్కొన్నారు. మృతురాలికి ముగ్గురు కుమారులు ఒక కూతురు ఉన్నారు.



# ఆధికార నాయకుల కనుసనల్లో పంట నష్టం చెక్కుల పంపిణి

**నర్సంపేట సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**

గత మార్చినెలలో కురిసిన ఆకాల వర్షాలకు పంట నష్ట పరిహారం రైతులకు అందే విషయంలో ఆధికారి పార్టీ నాయకుల కనుసన్నల్లో ఆధికారులతో ఇష్టాను సారంగా రైతుల భూ సర్వే చేయించి పంట నష్ట పరిహార చెక్కులను రైతులకు ఇచ్చారని కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం గ్రామ సర్పంచ్ మాడుగుల నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ నర్సంపేట ప్రధాన రహధారిపై పంట నష్టం అందని రైతులతో కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్నా చేశారు.ఈ సందర్భంగా కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు దేవెందర్ రావు,నర్సంపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బల రమణారెడ్డి,కత్తి కిరణ్ కుమార్,జిల్లా మహిళా అధ్యక్షురాలు కర్ణాటి పార్వతమ్మ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడుతూ ఇటీవ కురిసన వడగండ్ల వర్షానికి మండల కేంద్రంలోని రైతులకు పంట నష్టం జరుగగా ఇట్టి నష్టానికి ప్రభుత్వం అధికారులతో సర్వే నిర్వహించి నష్ట పోయిన రైతులను ఆదుకోవడం పోయి.అధికార పార్టీ వారి స్వలాభాలకోసం వారియొక్క నాయకులకు కార్యకర్తలకు భూమిలేని వారికి,భూమి కౌలు ఇచ్చిన వారికి ఇత ప్రాంతాలలో నివసించే వారికి పరిహారాన్ని అందించి ఆధికారులు నష్టం జరిగిన పంట పోలాలకు వెళ్లకుండా స్థానికి ఎమ్మెల్యే ఆదేశాలతో ఆధికార పార్టీ నాయకుల ఇండలల్లో కూర్చోని వారు చెప్పిన వారికే లబ్ధి చేకుర్చేలా లీస్టు తయారుచేసి వ్యవసాయం చేసే రైతున్నలను మోసం చేసి ఇంకా బుద్దిలేక మీము రైతులకు న్యాయం చేస్తుంటే దీనిని చూసి కాంగ్రెస్ పార్టీ మీద వోర్వలేక పోతున్నారని పత్రిక సమావేశంలో పెట్టడం సిగ్గుమాలిన పని అని కాంగ్రెస్ పార్టీ రైతుల మేలుకోరే పార్టీ అని అన్నారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట ఉపాధ్యక్షులు గజ్జి రాజు,నర్సంపేట ప్రధాన కార్యదర్శి పెండ్యాల మధు,మండల కార్యదర్శి జినుకల సంపత్,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ కార్యదర్శి ఎంబాడి శివగణేష్, గ్రామాల పార్టీ అధ్యక్షులు లక్నెపల్లి ఐలోని అశోక్,చిన్నగురజాల రాగిరి కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.